## 7300ఎంఏహెచ్ బ్యాటరీతో వన్‌ప్లస్ 15 విడుదల

చైనాకు చెందిన వన్‌ప్లస్ తన ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్ వన్‌ప్లస్ 15ను భారత మార్కెట్లో విడు దల చేసింది. క్వాల్‌కమ్ కొత్త స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్5 ప్రాసెసర్‌తో తీసుకొచ్చిన మొట్టమొదటి స్మార్ట్‌ఫోన్ వన్‌ప్లస్ 15 అని, సొంత డిటైల్‌మ్యాక్స్ ఇంజిన్‌తో ట్రిపుక్ 50ఎంపీ రేర్ కెమెరాతో ఇది వస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 16-ఆధారిత ఆక్సిజన్ ఓఎస్16తో పనిచేస్తుంది. దేశీయంగా మార్కెట్లో దీని ప్రారంభ ధర రూ. 72,999 నుంచి ఉండనుంది. రాత్రి 8 గంటల నుంచి ఇది అందుబాటులోకి తెచ్చినట్టు కంపెనీ వెల్లడించింది. 6.78 అంగుళాల క్యూహెచ్‌డీ ప్లస్, అమోలెడ్ డిస్‌ప్లే, హై బ్రైట్‌నెస్ మోడ్‌లో బ్రైట్‌నెస్ గరిష్టంగా 1800 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌కు ఇది సపోర్ట్ చేస్తుంది.


# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వెల రూ.5/ - పేజీలు : 8 శనివారం 15 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య


www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# ఎన్డీయే ప్రభంజనం



### బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జేడీ(యూ) కూటమి సునామీ

- 243 స్థానాలకు గాను 202 స్థానాలు కైవసం
- 35 సీట్లకే పరిమితమైన విపక్ష మహాగఠ్‌బంధన్
- బీజేపీకి 89, జేడీ(యూ)కి 85 సీట్లు
- 25 స్థానాల్లో ఆర్జేడీ, ఆరు స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు
- చిరాగ్ పాశ్వాన్ పార్టీకి 19 సీట్లు... 5 సీట్లలో ఎంఐఎం జయకేతనం
- సున్నా చుట్టేసిన ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీ
- ప్రజాస్వామ్య విజయంగా అభివర్ణించిన ప్రధాని నరేంద్ర మోదీ

3లో

89 సీట్లలో జయకేతనం ఎగురవేసిన బీజేపీ ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. మిత్రపక్షమైన జేడీ(యూ)ను వెనక్కి నెట్టి, కూటమి పెద్దన్నగా మారింది. కాంగ్రెస్, ఆర్జేడీలతో కూడిన మహాగఠ్‌బంధన్ పూర్తిగా కుదేలయ్యింది. కేవలం 35 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇక ఎన్నికల వ్యూహకర్తగా పేరుగాంచిన ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన సురాజ్ పార్టీ గుండుసున్నా చుట్టేసింది. ఘోర పరాజయం పాలయ్యింది. కనీస ప్రభావాన్ని కూడా చూపలేకపోయింది. సీట్లు సాధించడంలో విఫలమైన జన సురాజ్ పార్టీ చాలా స్థానాల్లో మహాగఠ్‌బంధన్ విజయావకాశాలను దెబ్బకొట్టింది. బిహార్ విజయంతో ఊపుమీదున్న బీజేపీ ఇక బెంగాల్ కోటపై కాషాయ జెండా పాతడానికి రెట్టించిన ఉత్సాహంతో సిద్ధమవుతోంది. బిహార్ విజయాన్ని ప్రజాస్వామ్య విజయంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. జంగిల్‌రాజ్ ఇక అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు.

## సుపరిపాలన, వికాసానిదే విజయం

**బిహార్ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ**

బిహార్‌లో సుపరిపాలన, వికాసం, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయానిదే విజయం అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టంచేశారు. శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే ఘన సాధించడంపై శుక్రవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'సుపరిపాలన గెలిచింది. అభివృద్ధి గెలిచింది. ప్రజా సంక్షేమ స్ఫూర్తి గెలిచింది. సామాజిక న్యాయం గెలిచింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేను చరిత్రాత్మకమైన, అపూర్వమైన విజయంతో ఆశీర్వదించినందుకు బిహార్‌లోని నా కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

# జూబ్లీహిల్స్‌పై విజయహస్తం

- ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కే పట్టం
- 24,729 ఓట్ల ఆధిక్యంతో విజేతగా నిలిచిన నవీన్‌యాదవ్
- సిటింగ్ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోయిన భారత రాష్ట్ర సమితి
- డిపాజిట్ కోల్పోయిన భాజపా

3లో



# బాధ్యత పెరిగింది



- రాష్ట్ర రాజకీయాల్లో ఎవరి పాత్ర ఏమిటో జూబ్లీహిల్స్ ఫలితం తేల్చేసింది
- మా పనితీరు, ప్రతిపక్షాల వ్యవహారశైలి గమనించి ప్రజలు విస్పష్ట తీర్పునిచ్చారు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ప్రజలు ఆశీర్వదించారు
- కేటీఆర్, హరీశ్‌రావు మారాలి.. క్రియాశీలకంగా లేని కేసీఆర్‌పై విమర్శలు సరికాదు
- కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు, నిధుల విషయంలో కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు
- ఇక అభివృద్ధిపై దృష్టి పెడతాం.. హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

**హైదరాబాద్**

రాష్ట్ర రాజకీయాల్లో ఎవరి పాత్ర ఏంటో, ఎవరి బాధ్యతలేంటో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం తేల్చేసిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. తమ రెండేళ్ల పనితీరు, ప్రతిపక్షాల వ్యవహారశైలిని నిశితంగా పరిశీలించిన ప్రజలు.. ఎవరు ఏ పాత్ర పోషించాలో, ఎవరు ఏ బాధ్యతలు నిర్వర్తించాలో స్పష్టం చేశారని వ్యాఖ్యానించారు. ఈ గెలుపు తమ బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును మరింత బాధ్యతతో ముందుకు తీసుకెళ్లాలని ప్రజలు తమను ఆశీర్వదించారని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం, హైదరాబాద్ అభివృద్ధి ప్రణాళిక, బీఆర్ఎస్..బీజేపీల వ్యవహారశైలి, ఎమ్మెల్యేల అనర్హత, స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం మాట్లాడారు. 'మేము ప్రభుత్వంలోకి వచ్చి రెండేళ్లవుతున్న సందర్భంగా జూబ్లీహిల్స్ ప్రజలిచ్చిన తీర్పు మా బాధ్యతను మరింత పెంచింది. ఈ గెలుపును బాధ్యతగా - మిగతా2లో




## సారీ.. సర్!

- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై
- రాహుల్ గాంధీ పోరాటం ప్రభావం శూన్యం!
- కూటమిలో లుకలుకలు, స్నేహపూర్వక పోటీ..
- అలవిమాలిన హామీలతోనూ దెబ్బ
- కొన్ని వర్గాల ఓట్ల పైనే దృష్టిపెట్టడం..

3

# కలిసిరాని సానుభూతి

- ఉప ఎన్నిక ఫలితంపై బీఆర్ఎస్ పోస్ట్‌మార్టమ్
- కాంగ్రెస్ ప్రలోభాలు, బెదిరింపులతోనే పార్టీ అభ్యర్థి ఓటమి
- సానుభూతి కూడా ఉపకరించలేదనే భావన




**హైదరాబాద్:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ యంత్రాంగం సర్వశక్తులూ ఒడ్డి కష్టపడినా కలిసి రాలేదనే అభిప్రాయం బీఆర్ఎస్‌లో వ్యక్తమవుతోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి గణనీయమైన ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలవడాన్ని బీఆర్ఎస్ సానుకూల ధోరణిలో - మిగతా2లో

## నెహ్రూ వేసిన పునాదులపైనే భారత్ వికాసం

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

వివరాలు 2లో..



# చౌటుప్పల్ లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

**చౌటుప్పల్. నవంబర్ 14. ప్రభాత సూర్య:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ రహదారిపై విజయోత్సవ ర్యాలీ నిర్వహించి బాణాసంచ కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు లు ముఖ్య అతిథులుగా విజయోత్సవ సంబరాలలో పాల్గొని మాట్లాడుతూ... ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు ప్రజలు పట్టం కట్టారని ఇది ప్రతిపక్షాలకు చెంప పెట్టని అన్నారు. రెండు సంవత్సరాల కాలంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, రైతులకు మద్దతు ధర, నిరుద్యోగ యువతకు 60 వేలు ఉద్యోగాలు, ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రజా ప్రభుత్వమని తెలియజేశారు. ఇదేవిధంగా రానున్న అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో



కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉబ్బు భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్ ,బాబా షరీఫ్, బొడిగే అరుణ బాలకృష్ణ గౌడ్,సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, షాదిఖాన చైర్మన్ ఎండి కరీం,మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, జాల శ్రీకాంత్ యాదవ్,రాచకొండ భార్గవ్, బొంగు జంగయ్య గౌడ్,మార్కెట్ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్ ,ఎండీ గౌస్ ఖాన్, చెరుకు లింగుస్వామి గౌడ్, బత్తుల విప్లవ గౌడ్,పెద్దగోని



రమేష్ గౌడ్,అశ్విన్ గౌడ్, చెంచాల శ్రీనివాస్,అర్ధ వెంకటరెడ్డి, మలిగే మల్లేష్, కంచరకుంట్ల రాంరెడ్డి, పస్తాం గంగారాములు, బండమీది వెంకటేశం, మారగోని శేఖర్, బండమీద ఎల్లయ్య, మీసాల శ్రీకాంత్, నల్ల నరసింహ, బొమ్మిని సాయిరాం, మాదని గోపాల్, గోపనబోయిన మహేష్ ,బొంగు శ్రీను, వెంకటేష్,తొర్పునురి రవి గౌడ్, ఎస్.కె చాంద్ పాషా, వర్కల రాము, దొనకొండ కృష్ణ, పబ్బతి వెంకటేశం, ఎజాష్ పాషా,ఆవుల రాజు ,ఆవుల గణేష్,కానుగు శేఖర్,యాదవ సంఘం నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్, ఒంటెల రవి, యాదవ్,మస్తాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలని (వాడ) నుండి అంగన్వాడి కేంద్రాన్ని తరలించే ప్రతిపాదన విరమించుకోవాలి



స్లాబ్ పెచ్చులు ఊడుతున్న అంగన్వాడి
కేంద్రానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలి
సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

**భువనగిరి, నవంబర్ 14( ప్రభాత సూర్య ):** అనాజిపురం గ్రామంలోని ఎస్సీ కాలని (వాడ) నుండి అంగన్వాడి కేంద్రాన్ని మార్చాలనే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్లాబ్ పెచ్చులు ఊడుతున్న అంగన్వాడి కేంద్రానికి వెంటనే నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని రెండవ రోజు నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సర్వే సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సామాజిక, ఆర్థిక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని ప్రధానంగా దళిత వాడలో దళిత



పిల్లలు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడానికి, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఫ్రీ - స్కూల్ విద్య అందించడానికి అందరికీ అందుబాటులో వారి మధ్యన ఏర్పాటు చేసిన అంగన్వాడి కేంద్రాన్ని వివిధ కారణాలు, కుంటి సాకులు చెప్పి మార్చాలని చూస్తున్న అధికారుల ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దళితులు విద్యపరంగా, వైద్యపరంగా, ఉపాధిపరంగా, హార్దికపరంగా వెనుకబాటు గురవుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దళితుల స్థితిగతులలో మార్పు రాలేదని పాలకులు మారిన దళితుల జీవితాల్లో మాత్రం రాలేదని నేటికీ అనేక రంగాలలో వెనకబాటుకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అనాజిపురం గ్రామంలో దళితవాడలో ఉన్న అంగన్వాడి కేంద్రం దళిత ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని అలాంటి కేంద్రాన్ని మార్చొద్దని సూచించారు. అంగన్వాడి కేంద్రము 2010



సంవత్సరంలోనే నిర్మాణం చేసినారని అక్కడక్కడ బిల్డింగ్ సంబంధించిన స్లాబు పెచ్చులు ఊడుతున్నాయని వాటికి తక్షణము నిధులు కేటాయించి మరమతులు చేపడితే ఎలాంటి ఇబ్బంది ఉండదని అందుకు జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు స్పందించి నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని కోరారు. మరమ్మతులు చేపట్టకుండా అంగన్వాడి కేంద్రాన్ని వేరే ప్రాంతానికి మార్చాలని చూస్తే కాలనీ ప్రజలతో ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని నర్సింహ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదగిరి, బొల్లెపల్లి లీల, శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, సభ్యులు, గ్రామ ప్రజలు బొల్లెపల్లి స్వామి, బొల్లెపల్లి క్రాంతి, బరిగల నవీన్, బొల్లెపల్లి అంజయ్య, వెంకటస్వామి, బొల్లెపల్లి పద్మ, శారద, బుచ్చమ్మ మొగిలిపాక స్వరూప, చేగూరి అండాలు తదితరులు పాల్గొన్నారు.

# సస్పెండ్ చేసిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలి

కార్మిక హక్కులను కలరాస్తున్న యాజమాన్యాలు
కార్మిక శాఖ జిల్లాలో పని చేసున్నదా
సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 14:** పాశమైలారం బిస్లరీ కంపెనీ, మల్లేపల్లి మైక్రో బాక్స్ పరిశ్రమలో సస్పెండ్ చేసిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోనే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. నేడు సంగారెడ్డి కేకే భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిస్లరీ, మైక్రో బాక్స్ కంపెనీలలో కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం యూనియన్ పెట్టకుంటే కార్మికులను ఉద్యోగం నుంచి తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పరిశ్రమల్లో కార్మికులు చట్టబద్ధంగా యూనియన్ పెట్టుకుంటే రాజ్యాంగ బద్ధమైన హక్కును సహించకుండా పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో యూనియన్ పెట్టుకున్నారనే సాకుతో ఐదు మందిని, మైక్రో బాక్స్ పరిశ్రమ లో 13 మందిని సస్పెండ్ చేయటం చాలా అన్యాయం అన్నారు. చట్టాలు అమలు చేయకపోతే,కార్మిక చట్టాలను రక్షించాల్సిన కార్మిక శాఖ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు.జిల్లా లో కార్మిక శాఖ పని చేస్తున్నదా అని ఆయన ప్రశ్నించారు. యూబీ నైజాం బీరు కంపెనీ ఉత్పత్తి ఆపివేశారు ఎవరి అనుమతి తీసుకుని ఉత్పత్తి ఆపివేయడం వల్ల 200 మంది కాంట్రాక్టు కార్మికులు ఉపాధి కోల్పోయారని అన్నారు. అనేక పరిశ్రమలలో కార్మికులకు కనీస వేతనాలు అమలు కావటం లేదన్నారు.కాంట్రాక్టు కార్మికులను నగ్నంగా ఆయా పరిశ్రమల యాజమాన్యాలు దోపిడీ చేస్తు,కార్మిక చట్టాలను ఉల్లంగిస్తున్న సంగారెడ్డి జిల్లాలో లేబర్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వేతనాలు ఇవ్వకుంటే రాష్ట్రంలో ఉన్న కమీషనర్, జేసీఎల్, డీసీఎల్ , కార్మికశాఖ మంత్రి ఏం చేస్తున్నారని మండిపడ్డారు. నరేంద్రమోడీ 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. ఇంకా అది పూర్తిగా అమలులోకి రాలేదని, ఈ చట్టాలు ఉండగానే ఇంతఘోరమైన పరిస్థితి ఉంటే రేపు ఈ చట్టాలు రద్దయిపోతే కార్మికులు కట్టుబానిసలుగా మారాల్సిన



పరిస్థితేనా అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్దంగా యూనియన్ పెట్టుకునే హక్కును కూడా యాజమాన్యాలు సహించే పరిస్థితి లేదనే కళ్లకు కట్టినట్టు తెలుస్తుందని తెలిపారు . ఈ అప్రజాస్వామిక వైఖరి విడనాడాలి,తొలగించిన కార్మికులను వెంటనే బిస్లరీ యాజమాన్యం, మైక్రోబాక్స్ యాజమాన్యం వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు యం నర్సిములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు

సంస్థాన్ లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు

**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 14( ప్రభాత సూర్య):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాకుల పేల్చిన కాంగ్రెస్ జెండాలను పట్టుకుని ఆనందోత్సవాలతో వర్షం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు మందుల మందు గోల బాలకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ నుమల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఆశీర్వదించి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలు బానసంచాలు కాల్చుతు హర్షం ప్రకటించడం జరిగింది. ఇది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు చూపించిన ఆదరణ మద్దతుకు నిదర్శనమని అన్నారు .ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్, సీనియర్ నాయకులు కుక్కల నరసింహ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్,ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ పానుగోతు బాలు నాయక్, సీనియర్ నాయకులు సుర్వి



ముత్యాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు నాతి లక్ష్మణ్, అందే నరేష్ యాదవ్, రేవనపల్లి గోపాల్, సింగం కృష్ణ, అంతటి స్వామి గౌడ్ , గుత్తా శేఖర్ రెడ్డి,గునిగంటి రాజు గౌడ్, దేవరకొండ పిచ్చయ్య, రామావత్ లాల్ సింగ్, కోర్ర గౌన్యా , అబ్బనగొని వంశీ యాదవ్, ఎండి యూసఫ్ ఖాన్, ఉప్పల రాజయ్య, నేరేడు నరసింహ, చిలువేరు పాల అంజయ్య, గొల్లూరి బిక్షంసాగర్, పెద్దగోని వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు ఎండి ముస్తఫా ఖాన్, ఎండి సాజిద్ ఖాన్, బొమ్మరబోయిన రవికుమార్, ఏపూరి శివయ్య,దుర్గం వీరయ్య, తదితరులు పాల్గొ నారు.

## విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

-హైదరాబాద్ డిసిఓ, కార్వాన్ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ కె వెంకట్రావు





**చౌటుప్పల్.నవంబర్ 14. ప్రభాత సూర్య :**విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హైదరాబాద్ డి సి ఓ, మలక్పేట కార్వాన్ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ కె వెంకటరావు తెలిపారు. హైదరాబాద్ జిల్లా శామీర్ పేట బాలుర పాఠశాలలో ఈనెల 6,8,13 వ తేదీలలో జరిగిన అండర్ -14,అండర్ -17 హైదరాబాద్ జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025-26 క్రీడా పోటీలలో మలక్పేట కార్వాన్ బాలుర పాఠశాల విద్యార్థులు పాల్గొని విజయం సాధించినట్లు హైదరాబాద్ డిసిఓ, మలక్పేట కార్వాన్ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ కె వెంకటరావు తెలిపారు. అండర్ -14 క్రీడ విభాగంలో కబడ్డి లో ద్వితీయ స్థానం రవితేజ టీం, 100 మీటర్ల పరుగు పందెంలో ఉమేష్, షాట్ పుట్ ప్రథమ,ద్వితీయ స్థానాల్లో అరవింద్, ప్రకాష్,చెస్ క్రీడలో చరణ్ ద్వితీయ స్థానం లు సాధించగా, అలాగే అండర్ -17 విభాగంలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు కబడ్డీలో ద్వితీయ స్థానం, ఖో ఖో లో మొదటి స్థానం, 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, తృతీయ స్థానాలు, 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం, 1500 మీటర్ల పరువు పందెంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు, 800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు, డిస్కస్ త్రో లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు, షాట్ పుట్ లో ద్వితీయ, తృతీయ స్థానాలు, హై జంప్ లో ప్రథమ స్థానం సంపాదించి తమ పాఠశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించినట్లు ప్రిన్సిపల్ కే వెంకట్రావు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను , క్రీడ ఉపాధ్యాయులు ఎం సతీష్, పి హేమంతులను అభినందించారు.

## ప్రాథమికోన్నత పాఠశాల వట్టిపల్లి పాఠశాలలో బాలల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు



**మర్రిగూడ నవంబర్ 14 ప్రభాత సూర్య** "నేటి బాలలు రేపటి పౌరులు" తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్ణయించబడుతుంది. ఆనందకరమైన బాల్యం తిరిగిరానిది. పిల్లలు దేవుళ్ళతో సమానం. పిల్లలు ఉత్సాహంగా ఉల్లాసంగా సంతోషంగా ఆటపాటలతో సృజనాత్మకతను పెంచుకునే వాతావరణంలో పెరగాలి. అందులో భాగంగా విద్యార్థులచే ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్వాయి వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులు మంజుల, లక్పతి ,పల్లవి, సుచరిత పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 14 :** జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించడంతో హత్నూర మండలంలోని కాంగ్రెస్ శ్రేణులంతా దౌల్తాబాద్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద హత్నూర మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేస్తూ సబురాల్లో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో మైనారి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం. ఏ. హకీమ్, మండల పార్టీ అధ్యక్షుడు కర్రే కృష్ణ మాజీ అధ్యక్షుడు కిష్టయ్య దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్నాల వెంకటేశం,మాజీ జడ్పిటిసి ఆంజనేయులు, సత్యం, యాద గౌడ్,రియాజ్, శ్రీకాంత్, ప్రసాద్, నవీన్, అజీజ్, సాధక్ అలీ, సతీష్, శ్యామ్,నవీన్,ఆంజనేయులు, ఇబ్రహీం, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 14( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కస్తూర్బా గిరిజన పాఠశాలలో పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుతారని ఆకాంక్షించారు భవిష్యత్తులో విద్యార్థులు మంచి స్థాయికి ఎదగాలని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు మంచి విద్యను అందిస్తున్న ఎస్ఓ అలాగే ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ అందించిన కార్పొరేట్ దుప్పట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో శివరంజని, కరుణ, కవిత, జ్యోతి, స్వప్న, జాకీర, అనిత తదితరులు పాల్గొన్నారు

# బీసీ జేఏసీ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్ధ నగ్న ప్రదర్శన

**నల్గొండ నవంబర్ 14 ప్రభాత సూర్య** బీసీలకు జనాభా ధమాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికల్లో నిర్వహించాలని ఈరోజు నల్గొండ జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్ధ నగ్న ప్రదర్శన చేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ మున్నాస ప్రసన్నకుమార్ మాట్లాడుతూ జనాభా తమాషా ప్రకారం బీసీలకు 42 శాతం కల్పిస్తూ జీవోలు చేసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. దాన్ని జీర్ణించుకోలేని కొన్ని అగ్రవర్ణాల శక్తులు కోర్టు కేసులు వేసి బీసీలకు 42 రిజర్వేషన్లు రాకుండా అడ్డుకోవడం జరిగింది. అగ్రవర్ణ నాయకులు ఎవరైతే కోర్టులో కేసులు వేశారు బీసీ వ్యతిరేకులుగా వారిని మేము చిత్రీకరించి వారి పైన పెద్ద పోరాటం చేసి కేసును ఉపసంహరించుకునే అంతవరకు ఉద్యమం ఇస్తామని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా కోర్టులో కేసులు లకు ఎలాంటి చెక్కులు లేకుండా న్యాయ పరంగా పోరాటం చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా కృషి చేయాలని కోరుతున్నాము ఈ రాష్ట్రం లోపల 60 శాతానికి పైబడి ఉన్న బీసీలు 42 శాతానికి అంగీకరించినప్పటికీ కూడా మా ఫలాలను అడ్డుకోవడం ముమ్మాటికీ ఆధిపత్య శక్తుల కుట్రలే అన్నారు. మేము గొంతమ్మ కోరికలు కోరడం లేదని న్యాయబద్ధంగా మాకు దక్కాల్సిన వాటా కోసం మాత్రమే పోరాడుతున్నామన్నారు. ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 50 శాతం పరిమితి దాటోద్దని ఉందని పదేపదే న్యాయ వ్యవస్థ మందు ఉంచుతున్నారని, ఇదే ఆదిపత్య శక్తులు ఇదే బిజెపి ప్రభుత్వం ఆధిపత్య వర్గాలకు అనుకూలంగా 2022లో 103 వ రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం పరిమితిని ఉల్లంఘించి ఈడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు పొందారని ఇది రాజ్యాంగ ఉల్లంఘన కాదా అన్నారు. భారత రాజ్యాంగంలోనూ చట్టంలోను ఎక్కడ కూడా 50% రిజర్వేషన్ల పరిమితి దాటోద్దని పేర్కొనలేదని వారన్నారు. 2022లో జనహిత్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఈడబ్ల్యూఎస్ కోటాలో 10 % పెంచడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని పిడిచిన తరఫున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించినప్పుడు ఆనాటి బిజెపి ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తూ 50 శాతం పరిమితి అనేది సాధారణ నియమం మాత్రమే కానీ చట్టంలో ఎక్కడ పేర్కొనబడలేదని చెప్పారు. అదేవిధంగా చంద్రచూడు ధర్మాసనం రిజర్వేషన్ల విషయంలో తీర్పునిస్తూ 50 శాతం రిజర్వేషన్ అనేది సాధారణ నియమం మాత్రమే కానీ దాన్ని కఠినంగా అమలు చేయాల్సిన అవసరం లేదని నొక్కి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం




జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్, చిలకరాజు చెన్నయ్య, దుడ్డు క్రిష్ణ మూర్తి, పుట్ట వెంకన్న గౌడ్, కట్టెకోలుదీపేందర్, చిలకరాజు సతీష్ కుమార్, కర్నాటి యదగిరి, యం.ఎ ఖదీర్ చెన్నూరి భరద్వాజ, గండిచెర్వువెంకన్న, నీలకంఠం నాగరాజు, మార్గం సతీష్ కుమార్, చెన్నోజు రాజు, పి.నాగరాజు, బి ధర్మేందర్, ఆర్. బాలాజీ, పాల్వాయి రవి, కట్టెకోలు దీపేందర్, కల్లూరి సత్యనారాయణ, గజ్జి అజయ్ కుమార్ యాదవ్, అంబటి శివ, గడుగోజు విజయ్, బాతుక సతీష్ యాదవ్, అంబటి రాజశేఖర్, దుర్గ, తదితరులు పాల్గొన్నారు

## నేటి బాలలే రేపటి పౌరులు ....
## కొండ విజయ్ కుమార్.....



**చందానగర్ ప్రభాత సూర్య :** నేటి బాలలే రేపటి పౌరులని లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్, హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని చందానగర్ పిజెఆర్ స్టేడియంలో బాలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా క్రీడల్లో రాణిస్తున్న పసువురు చిన్నారులకు టిఫిన్ బ్యాగ్ లతో పాటు క్రీడబాలలకు స్వీట్లు పంచిపెట్టారు. చిన్నారుల తమ జీవితంలో రాణించలంటే క్రమశిక్షణ ఏంతో అవసరమని కొండ విజయ్ కుమార్ తెలిపారు. చిన్నారులు క్రీడలతో దేహ దారుడ్యంతో పాటు క్రమశిక్షణ పోందవచ్చని తెలిపారు: ఈ కార్యక్రమంలో పలు క్రీడ శిక్షకులతో పాటు చిన్నారుల తల్లితండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

## బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం




**నల్గొండ నవంబర్ 14 ప్రభాత సూర్య** రామకోటి తండా, 4వ వార్డు సూర్యాపేట పట్టణ కేంద్రంలోని చార్లెట్ అనాధ ఆశ్రమం నందు బాలల దినోత్సవం సందర్భంగా బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పిల్లలకు స్విట్స్ పంచ్చిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం శ్రీమతి దుర్గం కరుణశ్రీ ఆశ్రమం పిల్లలకు ప్యాడ్స్, కంపాక్స్ బాక్స్ లు పంపిణి చేసి, వారు మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 14 న జరుపుకుంటారననీ, పిల్లల హక్కులు, విద్య మరియు వారి సంక్షేమంపై అవగాహన పెంచడమే దీని ముఖ్య ఉద్దేశ్యం,జవహర్‌లాల్ నెహ్రూ 1889 నవంబర్ 14న జన్మించిన నెహ్రూ స్వతంత్ర భారతదేశానికి తొలి ప్రధాని అనీ, పిల్లలంటే ఆయనకు చాలా ఇష్టం అనీ, దేశ భవిష్యత్తుగా పిల్లలను భావించేవారనీ "నేటి బాలలే రేపటి పౌరులుగా"వారు అభివర్ణించేవారననీ అందువల్ల ఆయనను ముద్దుగా "చాచా నెహ్రూ" అని కూడా పిలిచేవారనీ అన్నారు. ఈ సందర్భంగా బేతెస్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ పిల్లలు మీరు బాగా చదువుకొని గొప్పవారు కావాలని అన్నారు. అనంతరం ఇంత మంది పిల్లలను చేరదీసి పోషిస్తూ, ఇప్పటికే 120 మంది పిల్లలకు పైగా ఇక్కడ చదివించి, కొంతమంది నిరుపేద పిల్లలకు వివాహాలు జరిపించి, వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణి చేసి ఇంకా ఎన్నో చారిటి కార్యక్రమాలు నిస్వార్థంగా ప్రజలకు అందిస్తూ సేవా చేస్తున్నా చార్లెట్ ఆశ్రమం నిర్వాహకులు జాటోత్ డేవిడ్ రాజు - రంగమ్మ లను శాలువా, మెమంటోతో ఫౌండేషన్ తరుపున ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో యడవెల్లి చిన్న వెంకటేశ్వర్లు, టాటా లైఫ్ మరియు స్టార్ హెల్త్ మ్యానేజర్ బచ్చలకూరి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**-విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ...**

**చౌటుప్పల్. నవంబర్ 14. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారతదేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం, బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి తమ అనుభవాన్ని వారితో పంచుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ గా పి ధర్మజ, స్థానిక ఎమ్మెల్యేగా ఏ సాహిత్ రెడ్డి, చైర్మన్ గా పి అక్షిత్ లు బాధ్యతలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో చిన్నారి విద్యార్థిని విద్యార్థులు ఆనందోత్సవాలతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి ఆడి పాడి అలరించారు. అనంతరం పాఠశాల చైర్ పర్సన్ శ్రీమతి బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి




మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులని, నేటి బాలల చేతిలోనే రేపటి భవిష్యత్తు ఉందని విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి బహుమతి ప్రధానోత్సవం చేసి విద్యార్థులకు మిఠాయిల పంపకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో ఘనంగా బాలల దినోత్సవం


**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ శిల్పారామం లో బాలల దినోత్సవం సందర్భంగా శనివారం బాలకళాకారుతాలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగాయి. శ్రీమతి నల్లమోలు శ్రీలత శశిహాయ్ బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన లో సకల దేవతశ్లోకాలు , అలరిపు, పుష్పాంజలి , అంశాలను అధిత్రి, సంహిత, శ్రీనిక, అనన్య, రితిక మొదలైన వారు ప్రదర్శించారు. శ్రీమతి అర్చన మిశ్ర శిష్య బృందం చే కథక్ నృత్య ప్రదర్శనలో గురు వందన, గణేష్ వందన, తీన్తాల్ అంశాలను దృశ్య, నిత్య, ట్విషా, డివిష మొదలైన వారు ప్రదర్శించారు మరియు శ్రీమతి సాహితి అజ్జరపు శశిహ్య బృందం భరతనాట్య ప్రదర్శనలో మూషిక వాహన,



బ్రహ్మమొక్కటే, లాలీ శ్రీ క్రిష్ణయ్యా, మంగళం అంశాలను హంవీక, భవజ్ఞ, నిహారిక, తాన్విహ, చరిత, వర్ణిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 14( ప్రభాత సూర్య)** :యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో 14 నవంబర్ పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి సత్కరించారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశానికి 17 సంవత్సరాలు మొట్టమొదటి ప్రధానమంత్రిగా పనిచేసి పంచశీల సూత్రాలను అమలు చేసి దేశానికి ఎనలేని సేవ చేశారని, భారతరత్న అయ్యారని కొనియాడారు వారి స్ఫూర్తితో మనమంతా దేశభక్తిని కలిగి ఉండి భారతదేశానికి సేవ చేయాలని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దబడాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.



పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన వకృత్వ క్విజ్, చిత్రలేఖనము పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 14 :**ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు కంది మండలంలోని కవలంపేట, చెర్యల గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో పంట నష్టపోయిన పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు పెద్ద ఎత్తున పత్తి,వరి పంటలు తీవ్రంగా నష్టపోయినాయని అన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 40,000 తక్షణ పరిహారము అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరి,ప్రతి ధాన్యాలను కొనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో



అధికారులు తిరిగి రైతులకు భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు యం.నరసింహులు జిల్లా కమిటీ సభ్యుడు కృష్ణ నాయకులు ప్రభు రైతులు షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం లో ప్రజలు ప్రజా ప్రభుత్వం వైపే వున్నారని మరోసారి నిరూపించారు

**ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం**



**రామడుగు, నవంబర్ 14(ప్రభాత సూర్య):** ఎన్నిక ఏదైనా గెలుపు మాత్రం కాంగ్రెస్ దే అన్నట్లు ప్రతిపక్షాలకు దీటుగా రేవంత్ రెడ్డి నాయకత్వం బలమైన నాయకత్వం గా మరోసారి రుజువు చేస్తూ నేడు జూబ్లీహిల్స్ నియోజక వర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పై 24,658 ఓట్ల మెజారిటీ తో ఘన విజయం సాధించి విజయ ఢంకా మోగించిన సందర్భంగా రామడుగు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆద్వర్యం లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన చొప్పదండి శాసన సభ్యులు డా మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవెని తిరుపతి , మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు, మాజీ సర్పంచులు కోల రమేశ్, చంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుపురం పరశురాం , పంజాల శ్రీనివాస్, తడగొండ హనుమంతు , తడగొండ నర్సింగ్ బాబు,శీను ,ఆసిఫ్, లక్ష్మణ్ ,అజయ్ ,మధు, స్వామి ,వేణు ,మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, జిల్లా నాయకులు ,మండల నాయకులు ,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో డిసిసిబి వారోత్సవాల ను ప్రారంభించిన

**-డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**



**నల్గొండ నవంబర్ 14 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ లో వారోత్సవాలు డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు ఈ సందర్భంగా సహకార బ్యాంకును రాష్ట్రంలో రెండో స్థానం నుండి మొదటి స్థానానికి ఆర్ అండ్ బి శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పౌరసరపాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి మరియు రాజగోపాల్ రెడ్డి సహాయ, సహకారాలతో సహకార బ్యాంకు ను ముందంజలో తీసుకెళ్తామని వారోత్సవాలు 14 శుక్రవారం తేదీ నుండి ఈనెల 20వ తేదీ వారోత్సవాలు జరుపుతామని మీడియా సమావేశంలో తెలిపారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్ జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్**




**నల్గొండ నవంబర్ 14 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం నల్గొండ జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ వార్షికోత్సవాల ను బి. బాలమ్మ గ్రంథాలయ కార్యదర్శి,, డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్ జిల్లా గ్రంథాలయ చైర్మన్,, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,, నల్గొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి లు ప్రారంభించి మాట్లాడారు. నల్గొండ కేంద్ర జిల్లా గ్రంథాలయమును రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉంచుతామని. వారోత్సవాల సందర్భంగా పుస్తకాల ప్రదర్శన, నూతన పుస్తకాల ప్రదర్శన రీడింగ్ అవర్స్ నిర్వహిస్తామని, ముగ్గుల పోటీలు అక్షరాస్య దినోత్సవం ప్రతిభ పోటీలో నిర్వహించబడునని కేంద్ర జిల్లా గ్రంథాలయ యొక్క ఏకైక లక్ష్యం ప్రతి నిరుద్యోగి, మరియు పాఠకులకు పట్టణ ప్రజలకు ప్రతి పుస్తకాన్ని అందుబాటులో ఉంచి వారికి అండగా ఉంటామని తెలిపారు. కేంద్ర జిల్లా గ్రంథాలయ సంస్థను నూతన భవన నిర్మాణ కు, మౌలిక సదుపాయాలకు,, వసతులు కల్పిస్తామని ఈ యొక్క వారోత్సవాలు ఈనెల శుక్రవారం నుండి గురువారం వరకు ఘనంగా వారోత్సవాలు జరుపుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకి ధన్యవాదాలు..

**మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి నగేష్ నాయక్..**



**మాదాపూర్ ప్రభాత సూర్య :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బూత్ నంబర్ 118 అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది, దీనికి మేము వేం నరేందర్ రెడ్డి , పటేల్ రమేష్ రెడ్డి మరియు స్థానిక నాయకత్వం, మాధాపూర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని ,నవీన్ యాదవ్ విజయానికి అత్యధిక ఓట్లు అందించినందుకు గర్వంగా ఉంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ విజయానికి అండగా నిలిచిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ కేడర్ కు ప్రత్యేక ధన్యవాదాలు అని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి.నగేష్ నాయక్ తెలిపారు.

# రెడ్డిపల్లి భూ నిర్వాసితులతో మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత

**నర్సాపూర్ లో విద్యార్థులతో కలిసి బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కవిత**





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్14:** రైతుల భూములకు, ఇళ్లకు సరైన ధర ఇవ్వడం లేదని జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డి గ్రామంలో జాగృతి జనం బాట లో బాగంగా ఆమె పర్యటించారు.రీజనల్ రింగు రోడ్డు,కాళేశ్వరం, హై టెన్షన్ టవర్ల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ మూడు రకాల అంశాలు నా దృష్టికి వచ్చాయని అన్నారు.రీజనల్ రింగు రోడ్డుకు సంబంధించిన సర్వేను మార్చారని రైతులు కవిత దృష్టికి తీసుకెళ్లారు . హై టెన్షన్ టవర్ల వైర్లను కూడా రైతుల పొలాల మీదుగా తీసుకెళ్లారని ఆమెకు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ సోదరిగా చెపుతున్నా ఇక్కడ మాట్లాడిన అన్ని న్యాయమైన విషయాలపై కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అని ఆమె తెలిపారు.జిల్లాలోని మల్లన్న సాగర్ నిర్వాసితులు ఇక్కడ భూములు కొనుకున్నారు వారి భూములు మరోసారి పో యే పరిస్థితి ఏర్పడ్డది కాబట్టి అలా జరగకుండా ప్రభుత్వాన్ని కోరుతానన్నారు.రీజనల్ రింగు రోడ్డులో పెద్దవాళ్ళ భూములను కాపాడే విధంగా ఇస్త్రారితిన సర్వేలను మారుస్తున్నారని అన్నారు.ఇది రాజకీయం కాదు ఇప్పుడు వచ్చానన్నారు.మీకు అవసరమైతే హైదరాబాద్ లో పోరాడుతాను,రీజనల్ రింగు రోడ్డు సమస్య గురించి ఎవరిని కలవాలో వారిని కలసి మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అంతకు ముందు నర్సాపూర్ పట్టణంలోని పి ఎన్ రెడ్డీ ప్రైవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలల దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జూబ్లిహిల్స్ ఎన్నికపై కవిత మాట్లాడుతూ అది చిన్న ఎన్నిక అందులో చెప్పడానికి ఏముందన్నారు.నేను పార్టీలో ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడితే నన్ను బయటకు పంపారన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎన్ రెడ్డీ స్కూల్ సిబ్బంది,రెడ్డి పల్లి భూ నిర్వాసిత రైతులు ఉన్నారు.

## లింగోజీగూడెం జడ్.పి.హెచ్.ఎస్ లో బాలదినోత్సవ వేడుకలు



**చౌటుప్పల్. నవంబర్ 14. ప్రభాత సూర్య** :యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, లింగోజీగూడెం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ లో శుక్రవారం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలదినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. భారత మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నెహ్రూజీ పిల్లలపై చూపిన ప్రేమ, ఆప్యాయత ను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి పాటలు, నృత్యాలు, కవితా పఠనం, ప్రసంగాలు నిర్వహించి కార్యక్రమాన్ని ఆనందభరితం చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ. .ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకు పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. నెహ్రు చిత్రపటాన్ని 10 వ తరగతి విద్యార్థులు వైష్ణవి,ధరణి లు వారి చేతుల మీదుగా చిత్రించగా వారిని అభినందిచారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు మాధవ రెడ్డి, అరుణ, పురుషోత్తచారి, విజయలక్ష్మి, అనిల్ కుమార్ రెడ్డి, దేవేందర్, మహేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి బియ్యం అందజేసిన

**మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్**

**పిటిఎన్ సేవా ట్రస్టు చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్**



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్14( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల వెంకంబావితండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన క్రీస్తు శేషులు కరంటోతు రాజు అనారోగ్యతో చనిపోయాడు. తల్లి కూలి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. వారి కుమార్తె కరంటోతు రాజి– సందీప్ కుమార్ దంపతుల వివాహానికి క్వింటాల్ బియ్యం అందజేసిన మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు పానుగోతు పాండురంగ నాయక్ ,శోభ దంపతులు,పిటిఎన్ సేవా ట్రస్టు చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్,పానుగోతు ఆకాష్ రాజ్. ఈ కార్యక్రమంలో రమావత్ లక్ష్మణ్, నునావ త్ ఘన్ని రామ్ , కమలమ్మ, రాజు, పవన్ తేజ, చరణ్ ,కేసి, ఉప్పల ఆంజనేయులు, లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## పోటీలు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుతాయి.

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 14** :జిల్లాలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు నిర్వహించిన క్విజ్ పోటీలు విజయవంతంగా పూర్తయ్యాయి అని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. నారాయణఖేడ్ డివిజన్‌లో సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఎస్‌డీఎమ్ ఆధ్వర్యంలో, విరూపాక్ష ఆర్గనైజేషన్ సంస్థ సి ఎస్ ఆర్ నిధులు, హైదరాబాద్ ఆధారిత టోకెన్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.డివిజన్ పరిధిలోని మొత్తం 49 ప్రభుత్వ పాఠశాలల్లో మొదట స్కూల్ స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబరిచిన 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులను ఒక్కో పాఠశాలను టీమ్‌గా ఎంపిక చేశారు. అనంతరం మండలస్థాయి పోటీలు జరగగా, విజేతలైన ఏడు మండలాల టీములు, జుకల్‌లోని సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలలో జరిగిన డివిజనల్ లెవెల్ క్విజ్ ఫైనల్స్‌లో పాల్గొన్నారు. మొత్తం 7 టీములు పాల్గొన్న, ఈ తుదిపోరు నాలుగు మెయిన్స్ రౌండ్లు, ఒక బజార్ రౌండ్‌తో ఉత్కంఠభరితంగా సాగింది. విద్యార్థులు చురుకుతనం, తెలివి తేటలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడంతో పాటు, విజ్ఞానం వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయి అన్నారు. నారాయణఖేడ్ డివిజన్ ఈ కార్యక్రమంతో రాష్ట్రంలో విద్యా రంగానికి ఆదర్శంగా నిలిచిందని అని పేర్కొన్నారు.డివిజన్‌లో ఇంత పెద్ద స్థాయిలో నిర్వహించిన ఈ విద్యా కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది అన్నారు.విద్యార్థులు ప్రతిరోజు చదివే అంశాలను క్విజ్ రూపంలో ప్రశ్నించడం ద్వారా విద్యార్థులకు విషయ సంగ్రహణ శక్తి, మేధాశక్తి పెరుగుతుందన్నారు. దీంతో విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణిస్తారు అన్నారు. ప్రతిరోజు విద్యార్థులు తప్పనిసరిగా 15 నిమిషాల నుండి అరగంట సేపు దినపత్రికలు చదవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో ఉదయం ప్రార్థన సమయం లో దినపత్రికలలోని ముఖ్యాంశాలు చదివి వినిపిస్తున్నారని ఈ పద్ధతి వల్ల విద్యార్థులకు జర్నల్ నాలెడ్జ్ పెరుగుతుందన్నారు. ఈ పద్ధతిని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.విజేతల వివరాలు: మొదటి బహుమతి: నిజాంపేట్ మండలం బాచేపల్లి గర్ల్స్ పాఠశాల రెండవ బహుమతి: నాగిల్గిద్ద గర్ల్స్, కసర్ గుత్తి మూడవ బహుమతి : నారాయణఖేడ్– బాయ్స్

## రోజ్ బడ్స్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

**జాతీయ నాయకుల వేషధారణలతో అలరించిన విద్యార్థులు**

**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...**



**చౌటుప్పల్. నవంబర్ 14. ప్రభాత సూర్య** :యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని రోజ్ బడ్స్ పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం భారతదేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బేగంజాని ఉపాధ్యాయులతో కలిసి భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలతో తోటి విద్యార్థులకు బోధన చేసి తోటి విద్యార్థులతో తమ బోధన అనుభవాన్ని పంచుకున్నారు. విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బేగంజాని మాట్లాడుతూ... సమాజంలో విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకు వెళ్ళటంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనీయమైనదని తెలిపారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను వారు అభినందించి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవ వేడుకలలో చిన్నారి విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో ఘనంగా చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్ ...



**కుత్బుల్లాపూర్, నవంబర్ 14 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారంలో గల నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో చిన్నారుల ఆట పాట నవ్వులతో రంగు రంగుల వేషధారణలతో పండుగ వాతావరణం లా మారింది. చిన్నారుల పై నెహ్రూ అపారమైన ప్రేమను గుర్తుచేసుకుంటూ, ఆయన జయంతిని సంతోషంతో జరుపుకున్నారు. టెడ్డి బేర్ వేషధారణలో వచ్చిన విద్యార్థులు అందరి దృష్టిని ఆకర్షించారు. నృత్యాలు, పాటలు, ప్రసంగాలు వంటి ఆకట్టుకునే ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత ఆనందాన్నిచ్చాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యం.వై. రాజేశ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రతి పిల్లలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ప్రతిభ వెలుగులోకి రావడానికి ఇలాంటి సంబరాలు, సృజనాత్మక వేదికలు ఎంతో అవసరం. మా పాఠశాలలో చదువుతో పాటు విలువల్ని, ఆనందానుభూతిని పంచే కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం" అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. చివరగా విజ్ఞానంతో పాటు చిరునవ్వులు పంచే బాలల దినోత్సవం విద్యార్థులకు చిరస్మరణీయంగా నిలిచింది.

## నవీన్ యాదవ్ గెలుపుతో కూకట్ పల్లి డివిజన్ లో అంబరాన్నంటిన సంబరాలు





**రానున్న స్థానిక ఎన్నికలలో విజయం కాంగ్రెస్ పార్టీదే**

**కూకట్ పల్లి, నవంబర్ 14 (ప్రభాత సూర్య)** :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యదవ్ గెలుపు సంబరాలు శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మందుల శివకుమార్ అధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాణా సంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలును చూసి ప్రజలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. నాడు కంటోన్మెంటు, నేడు జూబ్లీహిల్స్, రేపు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్ లో కూడా కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉదయ్ రావు, ఎస్పీ పరశురాం, శ్రీరాముడు వెంకటేష్, అరుణ్, కన్నారావు, సోఫాన్ రావు, మేరాజ్, శంకర్ రావు, శ్రీకాంత్ రెడ్డి, ముత్తయ్య, రాజు, వెంకట్ యాదవ్, ఎల్లారెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

**: ఎంఈఓ గోలి శ్రీనివాస్**



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 14( ప్రభాత సూర్య):** నేటి బాలలే రేపటి పౌరులని మండల విద్యాశాఖ అధికారి గోలి శ్రీనివాస్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గిరిజన పాఠశాలలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన విచ్చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు, ప్రభుత్వం అందించిన కార్పొరేట్ దుప్పట్లు విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ శివరంజని,కరుణ ,కవిత, జ్యోతి, స్వప్న, జాకీర, అనిత తదితరులు పాల్గొన్నారు

## సూర్య సక్సెస్ స్కూల్ లో ఘనంగా చిల్డ్రన్స్ డే



**ఖమ్మం(సూర్య ప్రతినిధి)** సూర్య సక్సెస్ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటి నుంచి మూడో తరగతి విద్యార్థులకు ఫాన్సీ డ్రస్ కాంపిటిషన్ నాల్గు నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఆపరేషన్ సింధూర్ జరిగిన విధానంపై స్కిట్ వేశారు. జంక్ ఫుడ్ హెల్దీ ఫుడ్ గురించి 5,6,7 తరగతుల విద్యార్థులు నిఖిత టీచర్ స్కిట్ ద్వారా అవగాహన కల్పించారు. నాల్గు నుంచి ఎనిమిది తరగతుల విద్యార్థులు డాన్స్ చేసి అలరించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ డి.నాగేశ్వరరావు డైరెక్టర్ కల్యాణి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతో పాటు విద్యార్థులకు సంస్కృతిక కార్యక్రమాలు సైన్స్ ఫ్వేయిర్ వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యార్థుల కూడా ఇలాంటి కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని పరిజ్ఞానాన్ని పొందుకుంటున్నరని తెలిపారు. రానున్నరోజుల్లో ఇలాంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఖమ్మం స్టడీ సర్కిల్ అకాడమీ డైరెక్టర్ జీవీ నర్సింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఇన్ చార్జ్ కలియర్ రమ్య ఉపాద్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు ఓ వరం

**లబ్ధిదారులకు చెక్కును అందజేసిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, నవంబర్ 14 (ప్రభాత సూర్య)** :ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరమని టీ పిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. గత కొన్ని నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఫిరోజ్గూడ గ్రామానికి చెందిన ఉడగండ్ల విలియమ్ కూతురు ఉడగండ్ల బ్లెస్సి అనే యువతి అనారోగ్యం గురించి తెలుసుకున్న బండి రమేష్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఒక పూట ఆహారం స్వీకరించే పరిస్థితి లేకున్నా ఆమె ఆరోగ్య ఆర్థిక సహాయం కోసం అత్యవసర నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రి ఆరోగ్య సహాయ నిధి (ఎల్ ఓ సి)క్రింద లక్షా యాభై వేల రూపాయలు (150000.00) మంజూరు చేయించి చెక్కును శుక్రవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని నిరూపించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు ,పుష్ప రెడ్డి, లక్ష్మయ్య ,ప్రకాష్ ముదిరాజ్ , చున్ను పాషా ,మేఘనాథ్ ,మహేష్ ,మధు ,గోపాల్ చౌదరి ,వాసు, ఎజాజ్, రాజు ముదిరాజ్ దితరులు పాల్గొన్నారు.

# చోట, వెలంగణి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

**-జాతీయ నాయకుల వేషధారణలతో అలరించిన విద్యార్థులు**

**చౌటుప్పల్. నవంబర్ 14. ప్రభాత సూర్య** :యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని చోట,వేలంగణి పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం భారతదేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ ఉపాధ్యాయులతో కలిసి భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలతో తోటి విద్యార్థులకు బోధన చేసి తోటి విద్యార్థులతో తమ బోధన అనుభవాన్ని పంచుకున్నారు. విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలతో వచ్చి అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ... సమాజంలో విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకు వెళ్ళటంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనీయమైనదని తెలిపారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను వారు అభినందించి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవ వేడుకలలో చిన్నారి విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు



శ్రావణి మౌనిక,శ్రీలత, సహస్ర, నీరజ, ప్రజ్ఞ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబిటాస్ ది స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు

**జాతీయ నాయకుల వేషధారణలతో అలరించిన విద్యార్థులు**

**చౌటుప్పల్.నవంబర్ 14. ప్రభాత సూర్య** :యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని అంబిటాస్ ది స్కూల్ లో విద్యార్థులు శుక్రవారం భారతదేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జైపాల్ రెడ్డి, డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ అంబిక లు ఉపాధ్యాయులతో కలిసి భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలతో తోటి విద్యార్థులకు బోధన చేసి తోటి విద్యార్థులతో తమ బోధన అనుభవాన్ని పంచుకున్నారు. విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలతో వచ్చి అలరించారు. ఈ సందర్భంగా చైర్మన్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకు వెళ్ళటంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనీయమైనదని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి బాలలు విద్యార్థి దశనుండే మంచి క్రమశిక్షణ నడవడిక అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి సంవత్సరం భారతదేశపు తొలి ప్రధాని



జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవం గా జరుపుకుంటామని విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను వారు అభినందించి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవ వేడుకలలో చిన్నారి విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్లూ కోల్ట్స్ విభాగంలో పురుషులతోసమానంగా

# రాణిస్తున్న మహిళా పోలీసు కానిస్టేబుళ్లు!

**కరీంనగర్** : ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్న మహిళా పోలీసులు ప్రజలతో పెంపొందుతున్న సత్సంబంధాలు.. మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు విధుల్లో భాగంగా నిర్వహిస్తున్న స్థానిక సమావేశాలు సత్ఫలితాలిస్తున్నవి.పోలీసులకు సహకరిస్తున్న అన్నీ వర్గాల ప్రజలు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం. నేరాల నియంత్రణ, సమాచారం అందిన వెంటనే నేరస్థలానికి చేరుకొని సత్వర సేవలందించడం కోసం కరీంనగర్ కమిషనరేట్ లో 2016 డిసెంబర్ 04 వ తేదీన హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ తరహా బ్లూ కోల్ట్స్ సేవలు కరీంనగర్ పోలీసు కమిషనరేట్ వ్యాప్తంగా అప్పటి పోలీసు కమిషనర్ అయిన వి. బి. కమలాసన్ రెడ్డి ప్రారంభించారు. ఈ విభాగం ఏర్పాటుకు ముందు ఎక్కడైనా నేరం జరిగితే , పోలీసులకు సమాచారం తెలిసి వారు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి అరగంట నుండి గంట సమయం పట్టేది. ఈ సమస్యను నివారించి, ప్రజలకు అత్యవసర సమయాల్లో, క్షణాల్లో నేరాలు జరిగిన సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకునేలా బ్లూ కోల్ట్స్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. అయితే ఈ సేవలు ప్రారంభించి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన అనంతరం పోలీసులు అత్యవసర సమయాల్లో బాధితులను చేరుకునే సమయము దూరాన్ని బట్టి 05 నుండి 10 నిమిషాలకు తగ్గింది. ప్రస్తుతం కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా బ్లూ కోల్ట్స్ పోలీసులు స్పందించి, సంఘటన స్థలానికి చేరుకునే సమయం సగటున 07 నిమిషాలుగా వుంది.

ఈ బ్లూ కోల్ట్స్ విభాగానికి చెందిన పోలీసులు తమ విధుల్లో భాగంగా వారి వారి పరిధిల్లోని అన్ని వర్గాల ప్రజలను సమావేశపరిచి కమ్యూనిటీ మీటింగ్స్, ప్రస్తుతం సమాజంలో రోజురోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ నేరానికి గురైతే వెంటనే మొదటి గంటలోపే గోల్డెన్ అవర్ లో, 1930 కి ఫోన్ చేసి తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసేలా చర్యలు తీసుకునే అంశాలతో పాటు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే నష్టాలూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలిగే నష్టాలూ, మహిళల భద్రత, ఒంటరిగా ప్రయాణ సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోషల్ మీడియా వేదికగా జరిగే మోసాలపై, నేరాల నియంత్రణ కొరకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు మరియు కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసులు తీసుకుంటున్న సంస్కరణల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుంది. అంతేకాకుండా నేరాల నిరయంత్రణ మరియు ఛేదనలో సీసీ








కెమెరాల ప్రాముఖ్యతను స్థానిక ప్రజలకు వివరించడం, వాటి ఏర్పాటుకు కృషి చేస్తారు.అయితే గతంతో పోలిస్తే పోలీసుశాఖలో మహిళా పోలీసుల సంఖ్య క్రమంగా పెరగడం జరిగింది. అందుకుగాను మహిళా పోలీసుల వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకుగాను పోలీసు స్టేషన్లో నిర్వహించే విధులతోపాటూ, క్షేత్రస్థాయిలో సైతం విధులు నిర్వహించా లని ప్రస్తుత పోలీసుకమిషనర్ గౌష్ ఆలం నిర్ణయించారు. అందులో భాగంగా గత సెప్టెంబర్ నెల 26వ తేదీ నుండి కమిషనరేట్ వ్యాప్తంగా మహిళా పోలీసులను బ్లూ కోల్ట్స్ విధుల్లో వినియోగించే కార్యక్రమాన్ని సీపీ అధికారికంగా ప్రారంభించారు. అయితే మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు విధుల్లో భాగంగా నిర్వహిస్తున్న స్థానిక సమావేశాలు సత్ఫలితాలిస్తున్నవని, అన్నీ వర్గాల ప్రజలు పోలీసులకు సహకరిస్తున్నారని తెలిపారు. మహిళా పోలీసు కానిస్టేబుళ్లు, పురుష పోలీసులతో సమానంగా రాణిస్తున్నారన్నారు.

పాయింట్ బుక్ చెకింగ్స్ , రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై ఆరాతీయడం, విలేజ్ పోలీసు అధికారిణిగా రాణించడం, గ్రామ పంచాయితీల వద్ద మరియు పబ్లిక్ ప్లేసుల్లో పోలీసుల ద్వారా పొందే సేవలను గోడపత్రికలు అతికించి స్థానిక ప్రజలకు తెలియజేయడం చేస్తున్నారని సీపీ తెలిపారు.

**సీపీఆర్ విధానంపై శిక్షణ:**


ఇటీవల వయసుతో సంబంధం లేకుండా గుండెపోటుకు గురై మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు నిత్యం చూస్తూనే వున్నాము. అది దృష్టిలో ఉంచుకుని కమిషనరేట్ లో పనిచేస్తున్న మహిళా పోలీసు అధికారులు మరియు సిబ్బంది



అందరికీ గత నెల సెప్టెంబర్ 26వ తేదీన డి. ఎం.హెచ్ . ఓ. ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యుల సమక్షంలో కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు అకస్మాత్తుగా గుండెపోటు సంభవించిన వ్యక్తికి ప్రథమ చికిత్సలో భాగంగా సీపీఆర్ నిర్వహించే విధానంపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించామని సీపీ గౌష్ ఆలం తెలిపారు. అయితే క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు పూర్తి స్థాయిలో సుశిక్షితులుగా తీర్చిదిద్ది విధుల్లో చేర్చామని సీపీ తెలిపారు. అటువంటి సంఘటన ఎదురైతే బాధితులకు సీపీఆర్ నిర్వహించి ప్రాణాలను కాపాడే నైపుణ్యం వారికీ ఉందని సీపీ ఆశాభావం వ్యక్తం చేసారు. రానున్న రోజుల్లో కమిషనరేట్ ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు మరింత కృషి చేస్తామన్నారు.

## నల్గొండ ప్రేరణ స్కూలులో స్వపరిపాలన దినోత్సవం

**కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి**



**నల్గొండ నవంబర్ 14 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణ డీవీకే రోడ్ న్యూ చైతన్యపురి కాలనీలో ప్రేరణ కాన్సెప్ట్ స్కూల్ నందు బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా, ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, ప్రభుత్వ అధికారులుగా వివిధ పాత్రలు పోషించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏ. విష్ణువర్ధన్ రెడ్డి పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మా పాఠశాలలో నాణ్యమైన విద్య తో పాటు క్రీడలు, నైతిక విలువలు, సమాజానికి మంచి నాణ్యమైన విద్యను అందించడం మాకు ఏకైక లక్ష్యం కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు పోషించిన పాత్రల వివరాలు ముఖ్యమంత్రి కె యశ్వంత్, ఉపముఖ్యమంత్రిగా పి భరత్, బన్నీ, మంత్రులుగా పూజిత, అభినవ్, అభిరామ్, ప్రవాస్టిక్ ఎమ్మెల్యే లుగా ప్రశాంత్ రెడ్డి, భార్గవ్, అనిల్ శాసన మండలి సభ్యులు శ్రీనిధి, కలెక్టర్ గా అనిల్, విజ్ఞశ్రీ, ప్రిన్సిపాల్ గా సత్యనారాయణ, నిర్వహించారు.

## బేతేల్ సంస్థలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**మర్రిగూడ నవంబర్ 14 సూర్య** మండలంలోని సరంపేటలో ఉన్న బేతేల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వాహకులు జాతీయ బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు సుధీర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందని అన్నారు.బేతేల్ సంస్థ విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ప్రతి రోజు 30మంది విద్యార్థులకు ట్యూషన్ చెప్పడం తో పాటు భోజనం పెడుతున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిహెచ్ వెంకటరెడ్డి, ఎం.లింగయ్య, జె.లింగయ్య,కె.రవీందర్, రాజు, ఎ.శ్రీను,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణవేణి హైస్కూల్లో బాలల దినోత్సవం





**పెబ్బేరు నవంబర్14 ప్రభాత సూర్య** భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలో శుక్రవారం క్రిష్ణవేణి హైస్కూల్ లో నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని బాలల దినోత్సవం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన చేశారు. పలువురు దేశ, జాతీయ నాయకుల వేషధారణతో ప్రదర్శన నిర్వహించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు కలెక్టర్లు, డీఈవో, ఎంఈవో, సైనికుల వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ గౌడ్, కరస్పాండెంట్ ఎం రాఘవేందర్ గౌడ్, ఉపాధ్యాయులు రవి, హరీష్ ప్రసాద్, రామకృష్ణ, పారుక్, మాసూమ్, వెంకటేష్ గౌడ్, అనిల్, మానస, ప్రవళిక, మహాలక్ష్మి, శశికళ, పద్మ, అనూష, జ్యోతి, సురేఖ, నాహిత్, సరస్వతి తదితర ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## వెల్మకన్నె.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. లో బాలల దినోత్సవం వేడుకలు





**గట్టుపల్ ప్రభాత సూర్య నవంబర్ 14** :గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం వేడుక ఘనంగా జరిగాయి ప్రధాన ఉపాధ్యాయులు. ఆర్.బి రాములు . మాట్లాడుతూ. ఆయన పిల్లలు ఉద్దేశించి నేటి బాలలే రేపటి పౌరులని పండిట్ జవహర్లాల్ నెహ్రూ నీ ఆయన చేసిన సేవ గురించి గుర్తు చేస్తూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసగించారు. మా పాఠశాల.విద్యార్థులు ఉపాధ్యాయులు, అందరూ.పిల్లలు బాలల దినోత్సవ ప్రసంగాలు, నాట్య ప్రదర్శనలు, ఆట పాటలతో ప్రత్యేక ఆక్షరనంగా నిలిచింది ఈ కార్యక్రమంలో, ఎన్ .లింగయ్య , ఏ. దేవదాస్ , డి.వి . చారి బి. మల్లయ్య , జగన్నిసా బేగం , బి . మల్లేష్ యు. సుమ, వ్యాయామ ఉపాధ్యాయుడు కె. పరమేష్ , గ్రామ యువకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదిపర్లు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రిగ్గింగ్, రౌడీయిజం గెలిచాయి

**కాంగ్రెస్‌ది గెలుపే కాదని.. నైతిక విజయం తనదే: మాగంటి సునీతా**

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రిగ్గింగ్, రౌడీయిజం గెలిచాయని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ అన్నారు. ప్రతిచోట రిగ్గింగ్ చేయడం వల్లనే కాంగ్రెస్ గెలిచిందని తెలిపారు. కాంగ్రెస్‌ది గెలుపే కాదని.. నైతిక విజయం తనది, బీఆర్ఎస్‌దే అని ఆమె స్పష్టం చేశారు.జూబ్లీహిల్స్ ఎన్నికల కౌంటింగ్ అనంతరం మాగంటి సునీత మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామికంగా ఎన్నికలు జరిగాయని అన్నారు. పోలింగ్ రోజున ఎంతో అరాచకం సృష్టించారని తెలిపారు. ఒక మహిళపై అంతమంది రౌడీయిజం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని అన్నారు. నేను ఏం మాట్లాడినా.. కార్యకర్తలను పరామర్శించినా తప్పుగా ప్రచారం చేశారని మండిపడ్డారు. ఇవాళ ఉదయం నుంచే కౌంటింగ్ హాలులో ఆడవాళ్లపై కాంగ్రెస్ ర్యాగింగ్ మొదలుపెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిచోట రిగ్గింగ్ చేయడం వల్లనే కాంగ్రెస్ గెలిచిందని అన్నారు. ఒక మహిళపై కాంగ్రెస్ నేతలు రౌడీ రాజకీయం చేశారని అన్నారు. ప్రజలను కాంగ్రెస్ భయభ్రాంతులకు గురిచేసిందని తెలిపారు. గత ఎన్నికలు, ప్రస్తుత ఎన్నికలకు మధ్య తేడా ఏంటో ప్రజలు గమనించారని అన్నారు. తనకు మద్దతుగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# బాధ్యత పెరిగింది

-మొదటిపేజీ తరువాయి

స్వీకరిస్తామే తప్ప.. గెలిచినప్పుడు ఉప్పొంగిపోవడం, ఓడిపోయినప్పుడు కుంగిపోవడం కాంగ్రెస్ పార్టీకి తెలియదు. ఈ ఎన్నికలో మాకు 51 శాతం ఓట్లు వేయడం ద్వారా జూబ్లీహిల్స్ ప్రజలు విలక్షణ తీర్పునిచ్చారు. రెండేళ్ల మా పనితీరును గమనించి ఓ నిర్ణయానికి వచ్చి ఇచ్చిన తీర్పు ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో ఎవరి పాత్ర ఏంటో ప్రజలు స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవడం, మౌలిక వసతులు కల్పించడం, ఉద్యోగ, ఉపాధి ప్రణాళికలు రూపొందించడం కోసం ప్రభుత్వం పూర్తి స్థాయిలో పనిచేస్తుంది. ట్రిపుల్ ఆర్, రేడియల్ రోడ్లు, మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తర ణ, నగరానికి కృష్ణా, గోదావరి జలాలు, ట్రాఫిక్ సమస్య, ఎలివేటెడ్ కారిడార్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌లు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, చెరువులు,నాలాల కబ్జాల నియంత్రణ లాంటి కార్యక్రమాలతో హైదరాబాద్‌ను అన్నివిధాలా తీర్చిదిద్దుతాం..'అని రేవంత్ చెప్పారు.

**కేటీఆర్ అహంకారం,హరీశ్ అసూయ తగ్గించుకోవాలి**

'బీఆర్ఎస్ సోషల్ మీడియాలో విష ప్రచారం చేసింది. పెయిడ్ ఆర్టికల్స్, ఫేక్ సర్వేలతో అవహేళన చేసి అవమానించి అసభ్యకర భాషలో మమ్మల్ని దూషించారు. హరీశ్‌రావు అసూయను తగ్గించుకోవాలి. కేటీఆర్ అహంకారాన్ని తగ్గించుకోవాలి. వయసులో నా కంటే చిన్నవాడైన కేటీఆర్ ఇంకా చాలా కాలం రాజకీయాల్లో ఉండాల్సి ఉంది. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. వారసత్వ సంపద కాదు. ప్రతిపక్షం ఇప్పటికైనా సంయమనం పాటించాలి. కానీ ఇప్పుడు కూడా కేటీఆర్ తన మాటలను మార్చుకోవడం లేదు. హరీశ్‌రావు అసూయ తగ్గించుకుంటే మంచిది. ఆయన అసెంబ్లీలో కూర్చున్నప్పుడు మా వైపు తీక్షణంగా చూస్తాడు. ఆయన చూపులకే గనుక శక్తి ఉంటే మా వైపు కూర్చున్న వాళ్లంతా మాడి మసై పోతారేమోనని అనిపిస్తుంది. ఈ ఇద్దరి నాయకత్వాన్ని ప్రజలు ఆమోదిస్తారని ఎలా అనుకుంటున్నారో అర్థం కావడం లేదు. ఎన్నికలకు ఇంకో మూడేళ్ల సమయముంది. చివరి ఏడాదిలో రాజకీయాలు చేద్దాం. మరో రెండేళ్లు రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి. మంచి సూచనలు



చేయండి.. చర్చించండి.. ప్రభుత్వాన్ని ప్రశ్నించండి. ఇప్పటికైనా హైదరాబాద్‌ను మంచి నగరంగా తీర్చిదిద్దే మా ప్రయత్నానికి సహకరించండి..'అని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

**కేసీఆర్ ఆరోగ్యం అంతంత మాత్రమే..**

'కేసీఆర్‌ను ఆ కుర్చీ నుంచి తప్పించాలని హరీశ్‌రావు, కేటీఆర్ ప్రయత్నిస్తున్నారు. దీన్ని అర్థం చేసుకున్న కేసీఆర్ ఓసారి వాళ్లకు కూడా అవకాశమిస్తే అర్థం చేసుకుంటారనే ఉద్దేశంతో ప్రచారానికి రానట్టున్నారు. అయినా ఆయన అంత క్రియాశీలకంగా లేరు. ఆరోగ్యం అంతంత మాత్రంగానే ఉంది. ఆయన రాజకీయాల్లో క్రియాశీలంగా లేనప్పుడు విమర్శించడం భావ్యం కాదు..'అని సీఎం వ్యాఖ్యానించారు.

**నిధులు ఇవ్వనందుకే బీజేపీకి ఈ దుస్థితి**

'ఇప్పుడు అభివృద్ధిపై ఫోకస్ పెడతాం. ఆదాయం పెంచుకుంటాం. వనరులు సమకూర్చుకుంటాం. కేంద్రం నుంచి తేవాల్సిన అనుమతులు, నిధుల విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మూసీ ప్రక్షాళన చేపడితే ప్రతి నిమిషం అడ్డు తగిలారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, గోదావరి జలాలు, ట్రిపుల్ ఆర్ లాంటి వాటికి వీలున్నంత మేర అడ్డు తగులుతున్నారు. దీన్ని గమనించిన జూబ్లీహిల్స్ ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో 65 వేల ఓట్లు వచ్చిన బీజేపీకి..ఇప్పుడు 17 వేల ఓట్లు మాత్రమే వేశారు. కిషన్‌రెడ్డికి వచ్చిన ఓట్లలో 25 శాతం ఓట్లే ఇప్పుడు వచ్చాయి. ఆ పార్టీ డిపాజిట్ జప్తయింది. ఇది భూకంపం వచ్చే ముందు కనిపించే చిన్న ప్రకంపన లాంటిది. దీన్ని గమనించి ఇప్పటికైనా వ్యవహారశైలి మార్చుకోకపోతే ఆ పార్టీ కాలగర్భంలో కలిసిపోతుంది.

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులను తేనందుకే బీజేపీకి ఈ పరిస్థితి దాపురించింది. కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న పనుల గురించి, అనుమతుల గురించి చర్చించేందుకు కిషన్‌రెడ్డి సచివాలయానికి రావాలి..'అని రేవంత్ అన్నారు.

**బిహార్ ఎన్నికలపై సమీక్ష జరపలేదు**

'బిహార్ ఎన్నికల గురించి ఇంకా సమీక్షించలేదు. రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకునే అధికారాన్ని అధిష్టానం ఇస్తుంది కనుకనే ఇక్కడ ఎంఐఎంతో కలిసి పనిచేశాం. ఎమ్మెల్యేల అనర్హత అంశం స్పీకర్, సుప్రీంకోర్టు చేతిలో ఉంది. స్థానిక ఎన్నికల గురించి ఈ నెల 17వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో చర్చిస్తాం. న్యాయస్థానంలో ఉన్న అంశాలను పరిగణనలోకి తీసుకుని మంత్రులందరి సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటాం.'అని సీఎం చెప్పారు.

**అందరితో కలిసి ముందుకెళ్తాం..**

'2023 అసెంబ్లీ ఎన్నికల్లో మాకు 39.5 శాతం ఓట్లు వచ్చాయి. 2024 పార్లమెంటు ఎన్నికల్లో 41 శాతం వస్తే ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మా ఓట్లు 51 శాతానికి పెరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఏకతాటిపై నిలబడి పని చేస్తే ఎవరూ ఓడించలేరని మరోమారు రుజువయింది. బూత్ అధ్యక్షుడి నుంచి పీసీసీ అధ్యక్షుడి వరకు, వార్డు మెంబర్ నుంచి సీఎం వరకు అందరూ కలిసి పనిచేశారు. మాకు మద్దతిచ్చిన ఓటర్లకు, మీడియాకు, ఎంఐఎం, సీపీఐ, సీపీఎం, టీజేఎస్‌లకు, ఇతర సంఘాలకు కృతజ్ఞతలు. అందరితో కలిసి ముందుకెళ్తాం. మాకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. అభినందనలు..'అని రేవంత్ అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వివేక్, వాకిటి శ్రీహరి, సీతక్క, జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, నగర కార్పొరేటర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కలిసిరాని సానుభూతి

-మొదటిపేజీ తరువాయి

చూస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మూడో స్థానంలో నిలిచిన పార్టీ ప్రస్తుతం 38 శాతం ఓట్లు సాధించడాన్ని పరిగణనలోకి తీసుకుంటోంది. మరోవైపు కాంగ్రెస్ అనుసరించిన వ్యూహాలు, ఎత్తుగడలు, ప్రలోభాలు, అధికారాన్ని అడ్డం పెట్టుకుని చేసిన బెదిరింపులు తదితరాల మూలంగానే పార్టీ అభ్యర్థి ఓటమి చెందారని భావిస్తోంది.

**కలిసిరాని సానుభూతి**

ఇతర పార్టీలతో పోలిస్తే పార్టీ అభ్యర్థిని ముందుగానే ఖరారు చేసి, ప్రచార పర్వంలో దూసుకెళ్లినా స్థానిక పరిస్థితులు అనుకూలించలేదనే అభిప్రాయం బీఆర్ఎస్‌లో వ్యక్తమవుతోంది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య సునీతను బరిలోకి దించినా సానుభూతి ఆశించిన స్థాయిలో కలిసి రాలేదని అంటున్నారు. ఆమె వైవాహిక జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడి, ఘటనలు కొంత మేర ప్రభావం చూపి ఉంటాయని కూడా కొందరంటున్నారు. గోపీనాథ్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై ప్రజల్లో సానుకూలత ఉన్నా అది ఓట్ల రూపం దాల్చలేదనే అంచనాకు వచ్చారు.

**ప్రభుత్వ వ్యతిరేకతను నాటడంలో విఫలం**

పార్టీ పరంగా ప్రచారం, సమన్వయం, ప్రచార ఎజెండా అన్నీ సక్రమంగానే ఉన్నా..ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో ఉన్న వ్యతిరేకతను స్థానిక ప్రజల్లో బలంగా నాటలేకపోయామని బీఆర్ఎస్ భావిస్తోంది. బీజేపీ మొదటి నుంచీ ఈ ఎన్నికను సీరియస్‌గా తీసుకున్న దాఖలాలు కనిపించలేదని, క్షేత్ర స్థాయిలో ఆ పార్టీ నామమాత్ర ప్రచారానికే పరిమితం కావడం కూడా కాంగ్రెస్‌కు కలిసి వచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఎంఐఎంతో కాంగ్రెస్ దోస్తీ, గతంలో రెండు పర్యాయాలు ఓడిపోయిన నవీన్‌యాదవ్‌కు ఆ పార్టీ టికెట్ ఇవ్వడం, అజారుద్దీన్‌కు మంత్రి పదవి, మంత్రివర్గం మొత్తం నియోజకవర్గంలో మోహరించడం ఆ పార్టీ గెలుపునకు కారణమయ్యాయని బీఆర్ఎస్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

**ఈసీ, పోలీసుల పనితీరుపై అసంతృప్తి**

అధికార పార్టీ బెదిరింపులు, ప్రలోభాలు కూడా తమ ఓటమికి ప్రధాన కారణమని బీఆర్ఎస్ వర్గాలంటున్నాయి. నియోజకవర్గంలో సుమారు సగం మంది ఓటర్ల చిరునామాలు గందరగోళంగా ఉన్నాయని, వారు ఎక్కడ ఉంటారో కూడా తాము తెలుసుకోలేక పోయామని ప్రచారంలో పాల్గొన్న ఆ పార్టీ నేతలు చెప్తున్నారు. నకిలీ ఓట్ల అంశాన్ని తాము ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదని అంటున్నారు. పోలింగ్ సందర్భంగా దొంగ ఓట్లను పోలీసు విభాగం ఉద్దేశపూర్వకంగా నియంత్రించకపోవడం, ప్రలోభాలు, డబ్బు, చీరల పంపిణీ కూడా తమ విజయావకాశాలను దెబ్బతీశాయని విశ్లేషిస్తున్నారు.

# 17 నుంచి పత్తి కొనుగోళ్లు బంద్

హైదరాబాద్

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) విధించిన నిబంధనలను వ్యతిరేకిస్తూ జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు ఈనెల 17వ తేదీ నుంచి పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తామని అల్టిమేటం ఇచ్చాయి. ఎకరాకు ఏడు క్వింటాళ్లు, ఎల్%–%1, ఎల్%–%2 అంటూ కేటగిరీల వారీగా జిన్నింగ్ మిల్లులను విభజన చేయడానికి ఆదివారంలోగా రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. లేని పక్షంలో సోమవారం నుంచి పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తామని హెచ్చరించాయి.

ఈ నేపథ్యంలోవ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మిల్లుల యాజమాన్యాలతో మాట్లాడాలని, ఈ అంశాన్ని సీసీఐ దృష్టికి తీసుకుని వెళ్లాలని వ్యవసాయ శాఖ కార్యదర్శిని ఆదేశించారు. ఎల్%–%1, ఎల్%–%2 నిబంధనలతో రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీసీఐ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని సూచించారు. శుక్రవారం ఆయన వ్యవసాయ అధికారులతో జిన్నింగ్ మిల్లుల అల్టిమేటంపై సమీక్షించారు.

ఇప్పుడిప్పుడే ఎండ తీవ్రత పెరిగి, పత్తిలో తేమ శాతం తక్కువ ఉండే సమయంలో జిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోళ్లను నిలిపేస్తామని చెప్పడం రైతులకు మరిన్ని



ఇబ్బందులు తెచ్చిపెడతాయని మంత్రి వ్యాఖ్యానించారు. పత్తి కొనుగోళ్లపై కేంద్రానికి లేఖలు రాసినా ఎలాంటి స్పందన లేదని, అయినా జిన్నింగ్ మిల్లుల డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారం దిశగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్ర అధికారులు ఢిల్లీకి వెళ్లి కేంద్ర అధికారులపై ఒత్తిడి తెచ్చేలా యత్నిస్తున్నట్టు తెలిపారు.

**జిల్లాల వారీగా పత్తి దిగుబడిని లెక్కించాలి**

క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి జిల్లాల వారీ సగటు పత్తి దిగుబడిని లెక్కించేలా కలెక్టర్లకు వెంటనే ఆదేశాలివ్వాలని వ్యవసాయశాఖ కార్యదర్శిని మంత్రి తుమ్మల ఆదేశించారు. గత సంవత్సరం దిగుబడిపై పది శాతం పెరుగుదలను పరిగణనలోకి తీసుకొని ఈ సంవత్సరం పత్తి కొనుగోలు పరిమితిని ఎకరానికి 7 క్వింటాళ్లుగా నిర్ణయించామని కేంద్ర జౌళిశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు. అయితే రాష్ట్రంలో చాలా జిల్లాల్లో పత్తి దిగుబడి ఎకరానికి 11 క్వింటాళ్ల వరకు ఉంటుందని జిల్లా కలెక్టర్ల అంచనాల నేపథ్యంలో పత్తి కొనుగోలు పరిమితిని ఎకరానికి 7 క్వింటాళ్ల నుంచి 11 క్వింటాళ్ల వరకు పొడిగించాలన్న మంత్రి విజ్ఞప్తి మేరకు, కేంద్ర జౌళిశాఖ జాయింట్ సెక్రటరీ తెలంగాణలో ఎకరానికి సరాసరి పత్తి దిగుబడి గణాంకాలని లెక్కించి పంపించాలని కోరారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు వాస్తవిక పత్తి దిగుబడి గణాంకాలు వెంటనే సేకరించి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## మురిపించిన 3డివిజన్లు



హైదరాబాద్

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించి, బీఆర్ఎసకు చెందిన సిట్టింగ్ స్థానాన్ని ఎగరేసుకుపోయింది. అయితే, ఇక్కడి ఓట్ల గణాంకాలు విప్పుతున్న గెలుపు గుట్టు ఏమిటి? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ నియోజకవర్గ పరిధిలో మొత్తం ఆరు డివిజన్ల ఉండగా.. సోమాజిగూడ డివిజన్ కొంత భాగం కూడా నియోజకవర్గ పరిధిలో ఉంటుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు వచ్చిన మెజార్టీలో కీలక భూమిక పోషించింది మాత్రం రహమత్ నగర్ డివిజన్. ఇక్కడ 6,025 ఓట్ల మెజార్టీని ఆయన సొంతం చేసుకున్నారు. మొత్తం ఆరున్నర డివిజన్లలో కేవలం మూడు డివిజన్లలో వచ్చిన మెజార్టీనే మొత్తం మెజార్టీలో 61 శాతం కావటం విశేషం. రహమత్ నగర్, యూసఫగూడ, వెంగళరావునగర్‌లలో వచ్చిన ఆధిక్యత కాంగ్రెస్ అభ్యర్థి మెజార్టీని పాతిక వేల మార్కుకు దగ్గరగా తీసుకొచ్చింది.ఉత్సాహాన్ని ఇచ్చిన షేక్‌పేటగత అసెంబ్లీ ఎన్నికల్లో షేక్‌పేట డివిజన్‌లో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్ అధిక్యత సాధించారు. అయితే, ఉప ఎన్నికలో ఇక్కడ తమకు మెజార్టీ వచ్చే అవకాశం లేదని కాంగ్రెస్ వర్గాలు భావించాయి. అదే సమయంలో బీఆర్ఎస్ వర్గాలు షేక్‌పేట డివిజన్‌లో తమకు 3 వేల వరకు మెజార్టీ వస్తుందని బలంగా నమ్మాయి. అంచనాలకు భిన్నంగా ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి 1,940 మెజార్టీ రావటం గమనార్హం. షేక్‌పేట డివిజన్ మొత్తంలో 76 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. ఓట్ల లెక్కింపు మొదటి రౌండ్ పరిధిలోకి వచ్చిన 42 కేంద్రాల్లో కలిపి కాంగ్రెసకు 47 ఓట్ల మెజార్టీ వచ్చింది. అయితే, వీటిలో బీఆర్ఎస్ కంటే కాంగ్రెసకు ఎక్కువగా ఓట్లు వచ్చిన కేంద్రాలు 20 మాత్రమే. షేక్‌పేట డివిజన్‌లోని మిగిలిన పోలింగ్ కేంద్రాల ఓట్లను రెండు, మూడు రౌండ్లలో ఎర్రగడ్డ, వెంగళరావునగర్ డివిజన్ల పరిధిలోని మరికొన్ని పోలింగ్ కేంద్రాలతో కలిపి లెక్కించారు. కాంగ్రెసకు అధిక మెజార్టీ వచ్చిన డివిజన్లలో వెంగళరావు నగర్ రెండో స్థానంలో నిలిచింది. ఈ ఎన్నికలో కాంగ్రెసకు రహమత్‌నగర్ కొండంత అండగా నిలిచింది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి అత్యధికంగా 6,025 ఓట్ల మెజార్టీ లభించింది. క్వారీ స్థలాలు ఎక్కువగా ఉండే ఈ డివిజన్‌లో వడ్డెర సామాజిక వర్గం ఓటర్లు అధికంగా ఉంటారు. ఈ సామాజిక వర్గానికి చెందిన ముఖ్యనేత ఒకరు ఎన్నికలో కాంగ్రెస్ తరపున పని చేయటం ఆ పార్టీకి లాభించింది. ఈ ప్రాంతంలో పీజేఆర్ సానుభూతిపరులు ఎక్కువగా ఉన్నారు. ఆయన శిష్యులు పలువురు కాంగ్రెస్ తరపున పని చేయటం కూడా సానుకూల ఫలితానికి కారణమైంది. తమకు నష్టం చేసే డివిజన్లలో బోరబండ ఒకటి అని కాంగ్రెస్ వర్గాల్లో ఆందోళన ఉండేది. అయితే, స్థానిక నేతలను తమవైపు తిప్పుకోవటంలో విజయం సాధించటంతో కాంగ్రెస్ 2,842 ఓట్ల మెజార్టీ సాధించగలిగింది.

**ఊహించని మెజార్టీ**

ఓట్ల లెక్కింపులో రౌండ్ల వారీగా చూసినప్పుడు కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ ఏడో రౌండ్‌లో వచ్చింది. ఈ రౌండ్‌లో 4,000 వేల ఓట్ల మెజార్టీ సాధించింది. ఈ రౌండ్ పరిధిలోకి యూసఫగూడ, సోమాజిగూడ వస్తాయి. ఇందులో యూసఫగూడ తమకు అనుకూలంగా ఉంటుందని.. సోమాజిగూడలో వ్యతిరేక ఫలితం వస్తుందని కాంగ్రెస్ నేతలు భావించగా, అందుకు భిన్నంగా రెండు డివిజన్లలోనూ ఆ పార్టీకి ఆధిక్యత రావటం విశేషం.

# నెహ్రూ వేసిన పునాదులపైనే భారత్ వికాసం



రవీంద్రభారతి

శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతితోనే దేశం బలోపేతమవుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ తొలి ప్రధాని కాకపోయిఉంటే దేశం దయనీయ స్థితిలో ఉండేదన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శుక్రవారం సాయంత్రం విజ్ఞానదర్శిని స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో.. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ఈపీటీఆర్ఐ లైఫ్‌మిషన్ సహకారంతో.. నెహ్రూ శాస్త్రీయ దృక్పథానికి 80 ఏళ్ల వేడుకలో భాగంగా 'ఎరైజ్, ఎవేక్.. సైంటిఫిక్ తెలంగాణ, స్ట్రాంగ్ ఇండియా' పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. విజ్ఞానదర్శిని అధ్యక్షుడు రమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. "ఈరోజు భారత్ శాస్త్ర సాంకేతిక రంగాల్లో, ప్రజాస్వామికంగా ప్రపంచంలో అగ్రదేశంగా ఉండటానికి నాడు నెహ్రూ వేసిన పునాదులే కారణం. స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత ఆర్థికంగాను.. ఆహార, విద్యాపరంగాను పరిస్థితులు ఇబ్బందికరంగా ఉంటాయని గ్రహించిన నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు తీసుకొచ్చారు. వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధికి.. సమాజానికి అవసరమైన మిశ్రమ ఆర్థిక విధానాలు అమలు చేశారు. సైన్స్, డిఫెన్స్ రంగానికి చెందిన సంస్థలను ఏర్పాటుచేసి శాస్త్రీయ దృక్పథంతో కూడిన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టారు. పాలకులకు దార్శనికత, శాస్త్రీయ దృక్పథం లేనప్పుడు పరిపాలన ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుంది. సమస్యలు వస్తే 'చప్పట్లు కొట్టండి.. గంటలు కొట్టండి.. దీపాలు ఆర్పండి.. క్యాండిళ్లు వెలిగించండి' అంటే దేశం ఏమైపోయేదో ఆలోచిస్తేనే భయమేస్తోంది. యువత ఆలోచనలు, మేధస్సు విజ్ఞానవంతమైన తెలంగాణ నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడాలి. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని మంత్రివర్గంలోని సహచరులంతా బాగా చదువుకున్నవారు. తెలంగాణను ప్రపంచంతో పోటీపడేస్థాయిలో తీర్చిదిద్దాలని అనేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో.. ప్రతిభా పాటవ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, సీఎస్ఐఆర్–ఐఐసీటీ విశ్రాంత చీఫ్‌సైంటిస్ట్ లింగయ్య నాగరప్పు, శాస్త్రవేత్త సునీల, ఓయూ ఖగోళశాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ మహేందర్ ఆరోరి, అన్నామలై వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.శ్రీనివాసరావు, టీవైఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ టి.రాజు, సామాజికవేత్త ప్రతిభాలక్ష్మి పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌పై విజయహస్తం

హైదరాబాద్

అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఉప ఎన్నిక ఎంతో ఉత్కంఠకు తెరదీయగా ఫలితం తొలి రౌండ్ నుంచి ఏకపక్షంగా సాగింది. ముందస్తు సర్వేలు, ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలకు అందనంతగా తిరుగులేని ఆధిక్యం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ 24,729 ఓట్ల ఆధిక్యంతో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌పై ఘన విజయం సాధించారు. దాదాపు 12 శాతం ఓట్ల ఆధిక్యం లభించింది. ద్వితీయ స్థానంలో భారత రాష్ట్ర సమితి నిలవగా.. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది. శుక్రవారం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు జరిగింది. మధ్యాహ్నానికే పూర్తి ఫలితం వెల్లడైంది. ఈ ఎన్నికలో నోటాతో కలిపి 59 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పలువురు నామినేషన్లను దాఖలు చేశారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

**తొలిరౌండ్ నుంచి పై'చేయి'**

అధికార కాంగ్రెస్.. పోస్టల్ బ్యాలెట్ రౌండ్ నుంచి ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ప్రతి రౌండ్‌కు ఆధిక్యం పెరుగుతూ అందనంత ఎత్తుకు వెళ్లింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏడు డివిజన్లలో 407 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఎన్నికల సంఘం ఓట్ల లెక్కింపునకు ఈసారి 42 టేబుళ్లను ఏర్పాటు చేసింది. సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో 14 టేబుళ్లను ఏర్పాటు చేస్తారు. 42 టేబుళ్లను ఏర్పాటు చేయడంతో పది రౌండ్లలో లెక్కింపు పూర్తయింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభించారు. 101 పోస్టల్ బ్యాలెట్లలో కాంగ్రెస్‌కు 18 ఓట్ల ఆధిక్యం వచ్చింది. తర్వాత ఒకటో నంబరు పోలింగ్ బూత్ నుంచి 42 నంబరు వరకు ఈవీఎంల లెక్కింపు జరిగింది. ఈ బూత్‌లు షేక్‌పేట డివిజన్‌లో ఉన్నాయి. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్‌కు 47 ఓట్ల ఆధిక్యం వచ్చింది. రెండో రౌండ్‌లో షేక్‌పేటలో మిగిలినవి, ఎర్రగడ్డలోనివి కలిపి మరో 42 ఈవీఎంల లెక్కింపు జరపగా.. ఆధిక్యం 2,995కు పెరిగింది. తర్వాత ప్రతి రౌండ్‌లోనూ కూడా కాంగ్రెస్‌దే పైచేయి అయింది. తుది ఫలితం వెల్లడయ్యేసరికి 24,729 ఓట్ల ఆధిక్యం వచ్చింది. సిటింగ్ స్థానాన్ని భారత రాష్ట్ర సమితి కోల్పోయింది. గతంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని కూడా భారత రాష్ట్ర సమితి ఉప ఎన్నికలో కోల్పోయింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రస్తుతం కాంగ్రెస్ బలం రెండుకు చేరింది. భారత రాష్ట్ర సమితి నుంచి గెలిచి కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్న వారిలో దానం నాగేందర్(ఖైరతాబాద్), ప్రకాశ్‌గౌడ్(రాజేంద్రనగర్), అరెకపూడి గాంధీ(శేరిలింగంపల్లి)s, గూడెం మహిపాల్‌రెడ్డి(పటాన్‌చెరు) ఉన్నారు. వీరి పార్టీ మార్పు అంశం వివాదంలో ఉన్న విషయం తెలిసిందే.

**హోరాహోరీగా సాగిన ప్రచారం**

ఉప ఎన్నిక ప్రచారం హోరాహోరీగా సాగింది. అధికార కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, భాజపా నువ్వానేనా అన్నట్లు ప్రచారం నిర్వహించాయి. భారీ జనసమీకరణ, రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారం, పరస్పర ఆరోపణలు, దూషణల నేపథ్యంగా సాగింది. అభివృద్ధి, సంక్షేమం నినాదంతో సీఎం రేవంత్‌రెడ్డి రంగంలోకి దిగారు. భారత రాష్ట్ర సమితి పదేళ్లు, తమ రెండేళ్ల పాలన చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మెరుపు వ్యూహాలతో ముందుకెళ్లారు. చివరి రెండు రోజులు పోల్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారు. కిందటి రెండు ఎన్నికల్లో నవీన్‌యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా, ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేసి ఓడిన సానుభూతి ఓటర్లలో కనిపించింది.

**భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం భాజపానే అని ప్రచారం చేసినా...**

గత ఎన్నికల్లో పోటీచేసిన లంకల దీపక్‌రెడ్డి భాజపా నుంచి మరోసారి రంగంలోకి దిగారు. పార్టీ అభ్యర్థిత్వంపై మొదట్లో కొన్ని అభిప్రాయభేదాలు వచ్చాయి. దీపక్‌రెడ్డి తరఫున కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రచార బాధ్యతలను తీసుకుని విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ అధ్యక్షుడు రామచందర్‌రావు, చివర్లో బండి సంజయ్ కూడా పాల్గొన్నారు. కొంతమంది నాయకులు హాజరుకాలేదు. తమ పార్టీ.. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయమని భాజపా నేతలు ప్రచారం చేశారు. కానీ కేవలం 17,061ఓట్లు మాత్రమే వచ్చాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఈ నియోజకవర్గం పరిధిలో దాదాపు 40,552 ఓట్లు వచ్చాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే అభ్యర్థికి 25,866 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం డిపాజిట్ గల్లంతైంది.

**ప్రభావం చూపని స్వతంత్రులు**

స్వతంత్రులు, ఇతరులు ఈ ఉప ఎన్నికలో ప్రభావం చూపలేకపోయారు. చాలా తక్కువ ఓట్లు వచ్చాయి. ఎన్సీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మహ్మద్ అన్వర్ గురువారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు 24 ఓట్లు వచ్చాయి. ప్రాంతీయ రింగు రోడ్డు కోసం భూసేకరణకు నిరసనగా.. ఫార్మాసిటీని వ్యతిరేకిస్తూ.. ఉద్యోగ నియామకాలు కోరుతూ పలువురు నామినేషన్‌లు వేసినా వారి ప్రభావం ఏమాత్రం కనిపించలేదు.

**పోరాడి ఓడిన భారత రాష్ట్ర సమితి**

జూబ్లీహిల్స్‌లో భారత రాష్ట్ర సమితికి మంచి పట్టు ఉంది. ఇది సిటింగ్ స్థానం. 2009లో ఆవిర్భవించిన నియోజకవర్గంలో మొదట కాంగ్రెస్ విజయం సాధించింది. 2014లో తెదేపా తరఫున మాగంటి గోపీనాథ్ విజయం సాధించి భారత రాష్ట్ర సమితిలో చేరారు. తర్వాత 2018, 2023లలో గెలిచి హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ పార్టీ తిరుగులేని ఆధిపత్యం సాధించింది. ఏడు డివిజన్లలో ఐదు భారత రాష్ట్ర సమితి, రెండు ఎంఐఎం గెలిచాయి. ఉప ఎన్నికలో సానుభూతి పవనాలు ఉంటాయని పార్టీ ఆశించింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు, భారత రాష్ట్ర సమితి సంప్రదాయ ఓటు, మైనార్టీల ఓట్లు, కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం కలిసి వస్తాయని అంచనా వేసింది. ముందస్తు సర్వేల్లో భారత రాష్ట్ర సమితికి తిరుగులేని ఆధిపత్యం ఉందని తేలినట్లు ప్రచారం జరిగింది. నిఘా వర్గాల సర్వేలలోనూ ఇదే వెల్లడైంది. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ భారత రాష్ట్ర సమితి గ్రాఫ్ పడిపోయినట్లు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంగా ఉంది. భారత రాష్ట్ర సమితి తరఫున కేటీఆర్ అన్నీ తానై ప్రచార పర్వాన్ని నడిపించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు ప్రచారంలో పాల్గొన్నారు. హరీశ్‌రావుకు పితృవియోగంతో ప్రచారానికి దూరంగా ఉండటం, పార్టీ అధినేత కేసీఆర్ ప్రచారానికి రాకపోవడం కొంత లోపంగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ఎంఐఎం సత్తా!

## 25 స్థానాల్లో పోటీ.. ఐదింట విజయం

బిహార్‌లో ఎంఐఎం మరోసారి తన ఉనికిని చాటుకుంది. ఐదు స్థానాల్లో విజయం సాధించింది. 25 స్థానాల్లో పోటీ చేసిన ఆ పార్టీ.. ముస్లింలు అధికంగా ఉండే సీమాంచల్ ప్రాంతంలో ఉన్న మొత్తం 24 నియోజకవర్గాల్లో బరిలో దిగి ఐదు స్థానాలు గెలుచుకుంది. అన్నింటా 20 వేలకుపైగా మెజారిటీ సాధించింది. ఆమోర్ స్థానంలోనైతే ఏకంగా 38,928 ఓట్ల మెజారిటీ దక్కటం గమనార్హం. 2020 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఐదు స్థానాల్లో విజయం సాధించటం గమనార్హం.

పదేళ్ల కిందట తొలిసారి

బిహార్ రాజకీయాల్లోకి ఎంఐఎం పదేళ్ల కిందట ప్రవేశించింది. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు స్థానాలకు పోటీ చేసి ఓడిపోయింది. 2019లో కిషన్‌గంజ్‌లో జరిగిన ఉప ఎన్నిక ఎంఐఎంకు మరో అవకాశం ఇచ్చింది. ఆ ఎన్నికలో బీజేపీ అభ్యర్థిపై 10 వేలకుపైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించి బిహార్ అసెంబ్లీకి పార్టీ నుంచి తొలిసారిగా ఎమ్మెల్యేను పంపించింది. ఈ తొలి విజయం అందించిన ఊపుతో మరుసటి ఏడాది 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ, ఆర్‌ఎల్‌ఎస్పీతో పొత్తు పెట్టుకొని 20 స్థానాల్లో పోటీ చేసి ఐదు స్థానాల్లో విజయం సాధించి.. రాజకీయ విశ్లేషకుల దృష్టిని తన వైపునకు తిప్పుకొంది. ఈ ఐదింటిలో నాలుగు ఆర్జేడీ–కాంగ్రెస్ కూటమికి చెందిన సిట్టింగ్ స్థానాలు కావటం విశేషం. తద్వారా, సెక్యులర్ పార్టీల ఓట్లను ఎంఐఎం కొల్లగొట్టి వాటికి నష్టం చేకూరుస్తుందన్న వాదనలు బయల్దేరాయి.

# సారీ.. సర్!

పట్నా

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ, కాంగ్రెస మహాగఠ్‌బంధన్ కూటమి మహా గట్టి ఓటమిని మూటగట్టుకుంది. ఎగ్జిట్ పోల్స్ సర్వేలు కూడా అంచనా వేయని స్థాయిలో పరాజయం పాలైం ది. బిహార్ ఎన్నికల వేదికగా రాహుల్ గాంధీ పేల్చిన ఓటు చోరీ 'హైడ్రోజన్ బాంబు' తుస్సుమంది. ఆయన 1,300 కిమీ మేర చేపట్టిన 'ఓటర్ అధికార యాత్ర' ఏమాత్రం ప్రభావం చూపలేదు. దానికితోడు కూటమిలో సీట్ల పంపకాల లుకలుకలు, అలవిమాలిన హామీలపై ప్రజల్లో అసంతృప్తి కనిపించింది. లాలూ 'జంగిల్ రాజ్' నేపథ్యంతోనూ దెబ్బపడింది. కూటమిలోని ఆర్జేడీ 25 సీట్లలో, కాంగ్రెస్ 6, సీపీఐఎంఎల్ 2, సీపీఐ ఒక స్థానంలోనే విజయం సాధించగలిగాయి.

**గురి తప్పిన ఓటు చోరీ!**

దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన రాహుల్ గాంధీ ఓటు చోరీ ఆరోపణలను బిహారీలు పట్టించుకోలేదు. మీడియాలో, సోషల్ మీడియాలో రాహుల్ ఆరోపణలు, ఓటర్ అధికార యాత్ర, ఎస్ఐఆర్ పేరిట ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారన్న ఆరోపణలకు ప్రచారం లభించడంతో.. మహాగఠ్‌బంధన్ కూటమి కూడా దీన్నే ప్రధాన ప్రచారాస్త్రంగా ఎంచుకుంది. కానీ క్షేత్రస్థాయిలో ఓటర్లపై ఈ అంశాలేవీ ప్రభావం చూపలేదు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కొన్ని హామీలు మినహా స్థానిక అంశాలపై పెద్దగా దృష్టిపెట్టకపోవడం వంటివి ఓటర్లను ఆకట్టుకోలేకపోయాయి.

**అలవిమాలిన హామీలతోనూ దెబ్బ**

బిహార్‌లో ఎలాగైనా అధికారంలోకి రావాలని మహాగఠ్‌బంధన్ కూటమి ఇచ్చిన అలవిమాలిన హామీలు ఓటర్లను ఆకట్టుకోకపోగా, వ్యతిరేక ప్రభా వం చూపాయి. తమ కూటమి అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లోగా బిహార్‌లో ఇం టికొక ప్రభుత్వ ఉద్యో గం ఇస్తామని ఆర్జేడీ నేత తేజస్వియాదవ్ చేసిన ప్రకటన విస్మ యం కలిగించింది. సుమారు 2.76 కోట్ల మందికి ఉద్యోగాలు ఎలా ఇస్తారనే చర్చ జరిగింది. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామన్న హామీపై యువతలో వ్యతిరేకత వ్యక్తమైంది.

కూటమిలో లుకలుకలు,స్నేహపూర్వక పోటీ..

బిహార్‌లో ఈసారి గెలిచే అవకాశం ఉందన్న భావనతో మహాగఠ్‌బంధన్ కూటమి పక్షాలన్నీ ఎక్కువ సీట్లలో పోటీ కోసం పట్టుబట్టాయి. ముఖ్యంగా కాంగ్రె స్ క్షేత్రస్థాయిలో ఉన్న బలం కన్నా ఎక్కువ సీట్లు అడిగింది. అభ్యర్థుల ఎంపిక, వనరుల పంపిణీ, ప్రచారంలో కూటమి పార్టీల మధ్య సమన్వయం కొరవడిం ది. కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలు తరచూ కల్పించుకుని చర్చలు జరపాల్సి వచ్చింది. కూటమిగా పోటీ చేసినా.. 12 చోట్ల కాంగ్రెస్, ఆర్జేడీ అభ్యర్థులు స్నేహపూర్వక పోటీలో ఉండటం.. కూటమి లుకలుకలపై ప్రజల్లోకి వ్యతిరేక సంకేతాలు పం పింది. సీట్ల పంపిణీపై అసంతృప్తితో జేఎంఎం పార్టీ కూటమిని వీడటం కూడా ప్రభావం చూపింది.



**కొన్ని వర్గాల ఓట్ల పైనే దృష్టిపెట్టడం..**

మహాగఠ్‌బంధన్ కూ టమి ప్రధానంగా ము స్లింలు, యాదవ్‌ల ఓ ట్లనే నమ్ముకోవడమూ దెబ్బతీసిం ది. కూటమి తరఫున ఏకంగా 52 మందికిపైగా యాదవ్‌లకే టికెట్లివ్వడం ఇతర వర్గాల్లో వ్యతిరేకత వ్యక్తమైంది. తొలి నుంచీ ఆర్జేడీ వెంట ఉన్న దళితులు ఈసారి బీజేపీకి మద్దతునిచ్చారు. నితీశ్‌కు మద్దతుగా నిలుస్తూ వచ్చిన ఈబీసీలను ఆకట్టుకునేందుకు ఈ కూటమి ప్రయత్నించినా సఫలం కాలేదు. అదే టైంలో కాంగ్రెసకు మద్దతుగా ఉంటూ వచ్చిన అగ్రవర్ణాల ఓట్లూ ఈసారి బీజేపీ వైపు మళ్లాయి.

**రాహుల్ గాంధీకి.. నో సర్..**

బిహార్ గత అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాల్లో పోటీ చేసి 19 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్.. ఈసారి 61 స్థానాల్లో పోటీ చేసి, కేవలం 6 సీట్లలోనే గెలిచింది. అంటే కేవలం 6్న సీట్లలోనే విజయం సాధించింది. కాంగ్రెసకు కాసింత బలమున్న సీమాంచల్, మిథిల, మగధ ప్రాంతాల్లోనూ దారుణంగా దెబ్బ తగిలింది. ఓటు చోరీ ఆరోపణలు, హైడ్రోజన్ బాంబు వంటి ప్రకటనలతో విశేష ప్రచారం లభించినా.. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్ – సర్)ను తప్పుబడుతూ ఓటరు అధికార యాత్ర పేరిట బిహార్‌లో రాహుల్ గాంధీ కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఓటర్లు ఆదరించలేదు. కాంగ్రెస్ పార్టీకి బలమైన రాష్ట్ర నేత లేకపోవడం కూడా ఇబ్బందిగా మారింది. కాంగ్రెస్ దెబ్బవల్ల మొత్తంగా కూటమి సీట్లూ దారుణంగా తగ్గాయి

**తేజస్విని వీడని 'జంగిల్ రాజ్'!**

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించి బిహార్ భావి సీఎం అన్న స్థాయిలో ప్రచారం పొందిన తేజస్వియాదవ్‌కు తాజా ఫలితాలు చుక్కలు చూపించాయి. 143 సీట్లలో పోటీ చేసిన ఆర్జేడీ కేవలం 25 సీట్లే.. అంటే 20శాతమే గెలుచుకుంది. ఎన్డీయే కూట మి హవాకు తోడు లాలూ కుటుంబ పాలన సమయంలో బిహార్‌లో అరాచకాలకు పేరుపడిన 'జంగిల్ రాజ్' కూడా గట్టి ప్రభావమే చూపింది. ఎన్డీయే కూట మి తమ ప్రచారంలో నితీశ్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తావిస్తూనే.. ఆర్జేడీ, కాంగ్రెస్ కూట మి గెలిస్తే బిహార్ మళ్లీ 'జంగిల్ రాజ్'లోకి వెళ్లిపోతుందన్న ఆరోపణలు తీవ్రస్థాయిలో గుప్పించింది. ప్రధాని మోదీ కూడా స్వయంగా జంగిల్ రాజ్ ఆరోపణలు చేశారు. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 75 సీట్లతో అతిపెద్ద పార్టీగా నిలిచిన ఆర్జేడీ ఈసారి 25 సీట్లకు పడిపోవడం గమనార్హం.

**రాహుల్ యాత్ర చేసిన అన్ని సీట్లలో ఓటమి**

ఈ ఏడాది ఆగస్టులో బిహార్‌లో రాహుల్ గాంధీ చేపట్టిన 'ఓటరు అధికార యాత్ర' కొనసాగిన అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. 25 జిల్లాల్లోని 110 స్థానాల్లో 1,300 కిమీ మేర రాహుల్ ఈ యాత్ర చేశారు. నిజానికి లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆయన చేపట్టిన 'భారత్ జోడో' యాత్రలు పార్టీకి కొత్త ఊపిరినిచ్చాయి. రాహుల్ యాత్ర మార్గంలో 41 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలుచుకుంది. తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. ఆ విజయాలకు మరెన్నో కారణాలున్నా.. బిహార్‌లో యాత్రతోనూ సానుకూల ఫలితం ఉంటుందని కాంగ్రెస్ ఆశించింది. కానీ పరిస్థితి తలకిందులైంది.

# ఎన్డీయే ప్రభంజనం

పట్నా

బిహార్ శాసనసభ ఎన్నికల్లో అధికార ఎన్డీయే సీట్ల సునామీ సృష్టించింది. మొత్తం 243 స్థానాలకు గాను ఏకంగా 202 స్థానాలు దక్కించుకొని డబుల్ సెంచరీ కొట్టేసింది. తమకు ఎదురే లేదని నిరూపించుకుంది. మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతోంది. శుక్రవారం వెల్లడైన ఎన్నికల ఫలితాల్లో మొదటి నుంచీ చివరిదాకా బీజేపీ–జేడీ(యూ) కూటమి ప్రభంజనమే కనిపించింది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాకర్షణ శక్తి, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ అందించిన సుపరిపాలన కూటమి విజయానికి బాటలు వేశాయి.

ఈ అఖండ తీర్పు బిహార్ కోసం ప్రజలకు సేవ చేయడానికి నూతన సంకల్పంతో పనిచేయడానికి మాకు శక్తినిస్తుంది. అవిశ్రాంతంగా పనిచేసిన ప్రతి ఎన్డీయే కార్యకర్తకు నా కృతజ్ఞతలు. వారు మా అభివృద్ధి ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ప్రతిపక్షాల ప్రతి అబద్ధాన్ని గట్టిగా తిప్పికొట్టారు. రాబోయే కాలంలో, బిహార్‌లో అభివృద్ధి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపును తీసుకువచ్చేందుకు మేము అవిశ్రాంతంగా కృషి చేస్తాం. యువ శక్తి, నారీశక్తికి సుసంపన్న జీవితం అందజేస్తాం"అని పేర్కొన్నారు.

బిహార్‌లో గెలిచిన ప్రముఖులు

సాక్షి, న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అనేక సంచలనాలకు, ఆసక్తికరమైన గెలుపోటములకు వేదికగా ని లిచాయి. ఎన్డీఏ ప్రభంజనంలో కొందరు అగ్రనాయకులు, సి నీతారలు అనూహ్యంగా గెలిచి తమ పట్టు నిరూపించుకోగా, మరికొందరు అగ్రశ్రేణినేతలు, ముఖ్యంగా 'యాదవ్' కుటుంబం, భోజ్‌పురి స్టార్లు తీవ్ర పరాజయాన్ని చవిచూశారు.

శివానీ శుక్లా (ఆర్జేడీ): బాహుబలి నేత మున్నా శుక్లా కుమార్తె శివానీ, లాల్‌గంజ్ నుంచి గెలిచి రాజకీయ అరంగేట్రం చేశారు.

మైథిలీ ఠాకూర్ (బీజేపీ – గాయని): ఈ ఎన్నికల్లో అతిపెద్ద సెలబ్రిటీ విన్నర్. రాజకీయ అరంగేట్రంలోనే అలీనగర్ నియోజకవర్గంలో ఆర్జేడీ కంచుకోటను బద్దలుకొట్టి చరిత్రాత్మక విజయం సాధించారు.

శ్రేయసి సింగ్ (బీజేపీ – షూటర్): కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్, షూటర్ శ్రేయసి సింగ్ జమూయ్ స్థానం నుంచి 20,000 ఓట్లకు పైగా భారీ మెజారిటీతో రెండోసారి గెలుపొందారు.

వినయ్ బిహారీ (బీజేపీ – గాయకుడు/నటుడు): ప్రముఖ భోజ్‌పురి గాయకుడు, సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన వినయ్ బిహారీ లౌరియా స్థానం నుంచి మరోసారి సులభంగా గెలుపొందారు.

**ప్రభావం చూపని వామపక్షాలు**

హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ నేతృత్వంలోని ఎంఐఎం ముస్లిం మైనార్టీల ప్రాబల్యం కలిగిన సీమాంచల్‌లో 29 సీట్లలో పోటీ చేసి, ఐదు సీట్లు



సాధించింది. ఆ పార్టీ ఏ కూటమిలోనూ చేరకుండా ఒంటరిగానే బరిలోకి దిగడం విశేషం. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నాయకత్వంలోని ఎల్‌జేపీ(రామ్‌విలాస్) 19 సీట్లు సొంతం చేసుకుంది. హిందుస్తానీ అవామీ మోర్చా(సెక్యులర్) 5 సీట్లు, రాష్ట్రీయ లోక్ మోర్చా 4 సీట్లు, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ 2 సీట్లు, ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ ఒక స్థానాన్ని తమ ఖాతాలో వేసుకున్నాయి.

మరోవైపు ఈ ఎన్నికలు కాంగ్రెస్%–%ఆర్జేడీ కూటమికి చేదు అనుభవం మిగిల్చాయి. గత ఎన్నికల్లో 75 సీట్లు గెల్చుకున్న ఆర్జేడీ ప్రస్థానం ఇప్పుడు 25 సీట్ల వద్దే ఆగిపోయింది. కాంగ్రెస్ సంఖ్యాబలం 19 నుంచి ఆరుకు పడిపోయింది. గత ఎన్నికలతో పోలిస్తే ఆర్జేడీ, కాంగ్రెస్ బలం భారీగా తగ్గిపోయింది. సీఎం నితీశ్ కుమార్ ప్రజా వ్యతిరేకతను అధిగమించి మళ్లీ గెలుపు బావుటా ఎగురవేశారు. ముస్లింల ప్రభావం అధికంగా ఉన్న నియోజకవర్గాల్లోనూ బీజేపీ కూటమికి మంచి ఫలితాలు లభించాయి.

మైనార్టీ ఓటర్ల ఆలోచనా ధోరణిలో మార్పు వచ్చినట్లు దీన్నిబట్టి స్పష్టమవుతోంది. విపక్ష కూటమిలో భాగమైన వామపక్షాలు పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. బహుజన సమాజ్ పార్టీ ఒక స్థానం, సీపీఎం ఒక స్థానం గెల్చుకున్నాయి. మరోవైపు బిహార్ విజయంతో బీజేపీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. వచ్చే ఏడాది పలు రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఇప్పటినుంచే కష్టపడి పనిచేస్తామని తేల్చిచెప్పాయి. ఇదిలా ఉండగా, బిహార్ నూతన ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. నితీశ్ కుమార్‌కు మరోసారి అవకాశం దక్కకపోవచ్చని, బీజేపీ నాయకుడే తదుపరి ముఖ్యమంత్రి అవుతారని ప్రచారం సాగుతోంది. దీనిపై బీజేపీ గానీ, జేడీ(యూ) గానీ ఇంకా స్పందించలేదు.

**పెరిగిన ఎన్డీయే ఓట్ల శాతం**

బిహార్ ఎన్నికల్లో బీజేపీ, జేడీ(యూ) తమ ఓట్ల శాతాన్ని పెంచుకున్నాయి. 2020 ఎన్నికల్లో 110 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 19.46 శాతం ఓట్లు సాధించగా, ప్రస్తుతం 101 స్థానాల్లో పోటీకి దిగి 20.08 శాతం ఓట్లు దక్కించుకుంది. జేడీ(యూ) 2020లో 115 సీట్లలో పోటీ చేసి, 15.39 శాతం ఓట్లు కైవసం చేసుకుంది. ఇప్పటి ఎన్నికల్లో 101 సీట్లలో పోటీ చేసి, 19.25 శాతం ఓట్లు పొందింది.

ఆర్జేడీ ఓట్ల శాతం 23.11 నుంచి 23 శాతానికి పడిపోయింది. కాంగ్రెస్ ఓట్లశాతం 9.48 నుంచి 8.71 శాతానికి తగ్గిపోయింది. ఎంఐఎం ఓట్ల శాతం 1.24 నుంచి 1.85 శాతానికి పెరిగింది. ఈ ఎన్నికలతో విపక్ష కూటమి బలహీనతలు బయటపడ్డాయి. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను జనం విశ్వసించలేదని తేటతెల్లమవుతోంది. 'జంగిల్‌రాజ్' వద్దనుకొని, అభివృద్ధి, సుపరిపాలనకు ఓటు వేసినట్లు స్పష్టమవుతోంది.

**తేజస్వీ అతికష్టం మీద ఎన్నిక**

మహాగఠ్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్ అతికష్టం మీద గట్టెక్కారు. రాఘోపూర్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి సతీశ్ కుమార్‌పై 14,532 ఓట్ల తేడాతో గెలిచారు. తొలుత వెనుకంజలో ఉన్న తేజస్వీ చివరి రౌండ్లలో పుంజుకున్నారు. విపక్ష కూటమిలో మొహమ్మద్ షాబుద్దీన్ కుమారుడు ఒసామా సాహెబ్, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ అభ్యర్థి సందీప్ గౌరవ్ గెలిచారు.

ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా, మంత్రులు ప్రేమ్ కుమార్, మహేశ్వర్ హజారీ, సంజయ్ సరోగీ మరోసారి విజయం సొంతం చేసుకున్నారు. బీజేపీ అభ్యర్థిగా తొలిసారి పోటీ చేసిన యువ గాయకురాలు మైథిలీ ఠాకూర్ గెలిచారు. ఆమె అలీనగర్ స్థానం నుంచి ఆర్జేడీ అభ్యర్థి బినోద్ మిశ్రాపై 11,730 ఓట్ల తేడాతో నెగ్గారు.



## పాస్ ఉంటేనే లోపలికి అనుమతి

మరికొన్ని గంటల్లో మహేశ్-రాజమౌళి సినిమాకు సంబంధించిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ భారీ లెవల్లో జరగబోతుంది. శనివారం(నవంబరు 15) సాయంత్రం హైదరాబాద్ శివారులో ఈ వేడుక జరగనుంది. గత కొన్నిరోజుల్లో పలు ప్రమాదాలు జరిగిన దృష్ట్యా.. కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే డైరెక్టర్ రాజమౌళి ఇప్పటికే వీడియో రిలీజ్ చేసి తగు జాగ్రత్తలు చెప్పారు. ఇప్పుడు హీరో మహేశ్ బాబు వంతు వచ్చింది. పాస్‌పోర్ట్ (ఈవెంట్ పాస్) ఉంటేనే లోపలికి అనుమతి ఉంటుందని, లేదంటే మాత్రం వచ్చేయకండి అని సుతిమెత్తగా చెప్పారు. ఇంకా చాలా ఈవెంట్స్ ఉండనే ఉంటాయని అభిమానులు కంగారుపడొద్దని జాగ్రత్తలు చెప్పారు. 'ఈవెంట్ రోజున ఆర్ఎఫ్‌సీ మెయిన్ గేట్ మూసేసి ఉంటుంది. మీతో పాటు ఉన్న పాస్ స్కాన్ చేస్తే మీరు ఏ గేటు నుంచి రావాలో చూపిస్తుంది. ప్రతి ఒక్కరూ రూల్స్ పాటించండి. పోలీసులకు, సెక్యూరిటీ వాళ్లకు సహకరించండి. పోలీసులు మనకు చెప్పింది ఏంటంటే.. అందరూ ఎంత తక్కువ ట్రాన్స్‌పోర్టేషన్‌తో వస్తే అందరికీ అంత ఈజీగా ఉంటుంది. పాస్‌పోర్ట్ లేకుండా కంగారుపడి వచ్చేయకండి. మనకు ఇంకా చాలా ఈవెంట్స్ ఉంటూనే ఉంటాయి. రేపు సాయంత్రం కలుద్దాం' అని మహేశ్ బాబు చెప్పారు.



## హీరోగా టాలీవుడ్ కమెడియన్.. టైటిల్‌తోనే హైప్!

టాలీవుడ్‌కు ఆణిముత్యంలా దొరికిన కమెడియన్ సత్య. అతని కామెడీ టైమింగ్ చూసి మరో బ్రహ్మానందం దొరికాడంటూ ఇప్పటికే ప్రశంసలొచ్చాయి. అటు నటుడిగా.. ఇటు కమెడియన్‌గా టాలీవుడ్‌లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నారు. మత్తు వదలరా మూవీలతో సత్య తానేంటో నిరూపించుకున్నాడు. తెలుగు సినిమా కామెడీకి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయాడు. తాజాగా ఆయన హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. మత్తు వదలరా, హ్యాపీ బర్త్ డే చిత్రాలను తెరకెక్కించిన రితేశ్ రాణానే సత్యను హీరోగా ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రంపై టాలీవుడ్ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ మూవీ టైటిల్‌తో పాటు సత్య ఫస్ట్ లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ చిత్రాకి జెట్లీ అనే ఆసక్తికర టైటిల్ ఖరారు చేశారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా సత్య ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ టాలీవుడ్ సినీ ప్రియులను తెగ ఆకట్టుకుంటోంది.



## 'అఖండ 2 : తాండవం' తో బాలయ్య మాస్ పండగ మొదలు

నందమూరి బాలకృష్ణ అంటే ప్రత్యేకమైన డైలాగ్ డెలివరీ, పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, మాస్ ఇంపాక్ట్ తప్పక గుర్తుకు వస్తాయి. స్క్రీన్ మీద కనిపిస్తే థియేటర్లు దద్దరిల్లుతాయి. ఇప్పుడు అదే ఎనర్జీని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి బాలయ్య 'అఖండ 2 : తాండవం' తో సిద్ధమవుతున్నాడు. బోయపాటి శ్రీను %-% బాలయ్య కాంబినేషన్ అంటే ఎలాంటి స్థాయి హడావిడి జరుగుతుందో ప్రేక్షకులు బాగా తెలుసు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్‌తో అఖండ సీక్వెల్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. శివతాండవం చేస్తున్నట్టుగా బాలయ్య అద్భుతమైన లుక్ ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్‌కి సోషల్ మీడియాలో అద్భుత స్పందన వచ్చింది. ఆ తర్వాత వచ్చిన టీజర్ మరింత సెన్సేషన్ క్రియేట్ చేసింది. బాలయ్య పవర్, బోయపాటి స్టైల్ ఎలివేషన్స్, తమన్ బ్లాస్టింగ్ బీజీఎం అన్ని కలిపి సినిమాపై అంచనాలు రెట్టింపు చేసింది. పాన్ ఇండియా ఆడియన్స్ కూడా ఈ సీక్వెల్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమాపై భారీ అంచనాల నడుమ ఇప్పుడు మేకర్స్ ముంబై పీవీఆర్ జుహూలో 'అఖండ 2' ఫస్ట్ సింగిల్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఇప్పటి వరకు బాలయ్య సినిమాలు హైదరాబాద్ లేదా ఆంధ్రా/తెలంగాణలో ప్రమోషన్స్ చేసేవి. కానీ ఈసారి పాన్ ఇండియా టార్గెట్‌తో నేరుగా ముంబైలో ఈవెంట్ ప్లాన్ చేయడం హాట్ టాపిక్ గా మారింది. ఇదే ఈవెంట్‌తో సినిమా ప్రమోషన్స్ దేశవ్యాప్తంగా అధికారికంగా ప్రారంభం కానున్నాయి. సంగీత దర్శకుడు ఎస్.తమన్ మొదటి భాగంలో అందించిన %బీ+జీ% ఇప్పటికీ కల్ట్ లెవెల్ లో ఉంది. ఈసారి కూడా అఖండ రేంజ్‌ను మించిపోయేలా సౌండ్ డిజైన్, %బీ+జీ%, పాటల్లో తన బెస్ట్ ఇచ్చాడు. నాలుగు నిమిషాల పాటు సాగిన ఈ పాటలో బాలకృష్ణ పవర్ ఫుల్ లుక్‌లో కనిపిస్తూ ప్రేక్షకులకి మంచి అనుభూతి అందించాడు. బాలయ్య మాస్ ఇంపాక్ట్‌ను థియేటర్లలో ఎన్నడూ లేని విధంగా అనుభూతి చెందించేలా తమన్ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు అర్థమవుతుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న 'అఖండ 2 : తాండవం' డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. రిలీజ్‌కు ముందే ఫ్యాన్స్ సోషల్ మీడియాలో "తాండవం మొదలైంది" అంటూ భారీ ట్రెండ్ సృష్టిస్తున్నారు

## ఇలాంటివి చేస్తారని ఇంటర్వ్యూలకి రావాలంటేనే భయమేస్తుంది

నేషనల్ క్రష్ రష్మిక ఇటీవల 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాతో ప్రేక్షకులను కన్నీరు పెట్టుకునేలా చేసింది.ఆమె నటనకు అమ్మాయిలతో పాటు సినీ సెలబ్రిటీలు సైతం ఫిదా అయిపోయారు. కానీ గత కొద్ది రోజులుగా ఆమెను నెటిజన్లు దారుణంగా ట్రోల్స్ చేస్తున్నారు. ఇటీవల చేసిన కామెంట్స్ కాస్త వివాదాస్పదమవ్వగా.. అమ్మడుని ఆడేసుకుంటున్నారు. అసలేం జరిగిందంటే.. రష్మిక 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా జగపతి బాబు హోస్ట్ చేస్తున్న జయమ్ము నిశ్చయమ్ము టాక్ షోలో పాల్గొని పలు కామెంట్లు చేసింది. కానీ ఇందులో మరీ ముఖ్యంగా.. అబ్బాయిలకు పీరియడ్స్ వస్తే ఆ బాధ వాళ్లకు తెలిసేది అని చెప్పింది. ఇక వాటిని కాస్త తప్పుగా అర్థం చేసుకున్న జనాలు ఫైర్ అవుతున్నారు. మగవాళ్లు ఎంత కష్టపడుతున్నారో చూడు.. కుటుంబాన్ని మొత్తం పోషించేది మగవారే అని మండిపడుతున్నారు. అలాంటిది మగవారిని చులకనగా మాట్లాడుతావా? అని తిడుతున్నారు. తాజాగా, ఈ విషయంపై రష్మిక స్పందిస్తూ.. "నేను అందుకే ఇంటర్వ్యూలకు రాను. ఒకవేళ వస్తే ఏదో ఒకటి అడుగుతారు. ఆ ప్రశ్నలకు నేను చెప్పిన సమాధానాలను తప్పుగా అర్థం చేసుకుని నా మీద ట్రోల్స్ చేస్తారు. ఇటీవల మగవారికి పీరియడ్స్ రావాలన్న ఉద్దేశం వేరు. కానీ వాళ్లు అర్థం చేసుకున్నది వేరే. నా కామెంట్స్‌ను కొందరు తప్పుగా ప్రచారం చేస్తున్నారు. కానీ ఎలాంటి దురుద్దేశం లేదు. ఇలాంటివి చూసినప్పుడు ఇంటర్వ్యూలకు రావాలంటేనే భయం వేస్తోంది" అని చెప్పుకొచ్చింది. కాగా.. రష్మిక త్వరలో 'మైసా' అనే పాన్ ఇండియా సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.



## ఎలాంటి సమాజంలో జీవిస్తున్నామో ఇప్పుడే అర్థమైంది

షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ఫుల్ పాపులారిటీ దక్కించుకుని నటనపై ఆసక్తితో హీరోయిన్‌గా ఇండస్ట్రీలో కొనసాగుతోంది చాందినీ చౌదరి. 'కలర్ ఫొటో' చిత్రంలో వచ్చి మొదటి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అప్పటినుంచి పలు చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమాతో బిజీగా ఉంది. ఈ మూవీ నేడు గ్రాండ్‌గా విడుదలై.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే.. తాజాగా, చాందినీ చౌదరి సోషల్ మీడియా ద్వారా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఓ కార్ షోరూం వద్ద కొందరు వీధి కుక్కలను పట్టుకుని తీసుకువెళుతున్నారు. అయితే ఆ కుక్కను బంధించి ట్రాలీలో ఎక్కిస్తున్న క్రమంలో దాన్ని కింద నుంచి పైకి విసురుతున్నట్లుగా ఉంది. అందులో పట్టకపోవడంతో కుక్క కిందపడిపోతుంది. బ్రతికి ఉన్న కుక్కను వస్తువులా ట్రీట్ చేస్తూ నిర్లక్ష్యంగా దాన్ని పైకి విసరడం చేస్తున్న వీడియోను షేర్ చేస్తూ ఫైర్ అయింది. "నోరులేని జీవాల పట్ల ఇంతటి అమానుషమా. అవి కూడా మనలాగే ప్రాణులనే విషయాన్ని చాలామంది మర్చిపోయారు. వాటిని అలా విసరడం ఎంత ఘోరమైన చర్య. వాటికి హాని కలుగుతుందనే కనీస ఆలోచన లేకుండా విచక్షణా రహితంగా ప్రవర్తిస్తున్నారు. కనీసం జంతువుల పట్ల జాలీ, దయలేని సమాజంలో మనం జీవిస్తున్నాం అని ఈ సంఘటతో అర్థమైంది" అని రాసుకొచ్చింది. ఇక ఈ ఘటన విశాఖపట్నంలోని వరుణ్ మోటార్ ముందు జరిగినట్లు తెలపడంతో పాటు మున్సిపాలిటి అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.